# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 119 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | గురువారం 19 జూన్ 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 119 19-06-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-


### ఈనెల 20న తెలుగు రాష్ట్రాల్లో
## స్కూళ్లు బంద్?

**అమరావతి జూన్ 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

తెలుగు రాష్ట్రాల్లో విద్యార్థులకు ఈ నెల 20న స్కూళ్లకు సెలవులు వచ్చే అవకాశముంది. కేంద్రం

- తరువాయి 2లో..



### మావోయిస్ట్‌లకు
# మరో ఎదురుదెబ్బ

**చలపతి సతీమణి అరుణ, కేంద్ర కమిటీ సభ్యుడు ఎన్‌కౌంటర్ హతం**

**మన్యంలో మరో ఎన్ కౌంటర్ - ముగ్గురు మావోయిస్టులు మృతి**

**చింతూరు, రంపచోడవరం, జూన్ 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఆపరేషన్ కగార్ వద్దు.. శాంతి చర్చలు ముద్దు అంటూ ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో ప్రతిపక్ష పార్టీలు గగ్గోలు పెడుతుంటే.. అటు





లొంగుబాట్లు, అటు అగ్రనేతల ఏరివేతకు నిరసనగా ఈ నెల 20న భారత్ బంద్‌కు మావోయిస్టు పార్టీ సన్నద్ధమవుతోంది. ఇంకో వైపు విశాఖ తీరంలో ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలకు ప్రధాని మోదీ వస్తుండగా.. ఏపీ గ్రే హౌండ్స్ దళం చరిత్ర సృష్టించింది. అల్లూరి


- తరువాయి 2లో..

# వృద్ధి'లో ఏపీ పరుగులు..
## ఎలాగో చెప్పిన సీఎం చంద్రబాబు...

**అమరావతి జూన్ 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

తలసరి వృద్ధి.. దేశానికి, రాష్ట్రానికి సంబంధించిన అభివృద్ధిని సూచిస్తుంది. ఈ విషయంలోనే రాష్ట్రాలు కూడా పోటీ పడతాయి. తాజాగా కేంద్ర తలసరి వృద్ధితో పోల్చుకుంటే.. ఏపీ జోరుగా ముందుకుసాగుతోందని సీఎం చంద్రబాబు చెప్పారు. ఇది ఎలా సాధ్యమైందో కూడా ఆయన గణాంకాల రూపంలో వివరించారు. తాజాగా అమరావతిలో సీఎం చంద్రబాబు ప్రణాళిక శాఖపై సమీక్షించారు. ప్రస్తుతం.. ఏపీ తలసరి వృద్ధి 11.89 శాతంగా నమోదైనట్టు తెలిపారు. అదే దేశీయంగా చూసుకుంటే జాతీయ స్థాయిలో వృద్ధి 8.7 శాతంగా ఉందన్నారు. అంటే.. కేవలం ఏడాది కాలంలోనే 3 శాతానికి పైగా వృద్ధి చెందామని వివరించారు. దీనిని నిలబెట్టుకోవడంతోపాటు.. 15 శాతం వృద్ధి లక్ష్యంగా అడుగులు వేయాల్సిన అవసరం ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. దీనికి సంబందించి ఎలాంటి కార్యాచరణ ప్రారంభించాలి? అనుసరించాలి? అనే విషయాలపై కసరత్తు చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఎకానమీ, గ్రోత్ డ్రైవర్స్(వృద్ధి ప్రాధాన్యాలు), జీఎస్‌డీపీ ప్రొజెక్షన్స్, కీ పెర్ఫామెన్స్ ఇండికేటర్లపై తగు సూచనలు చేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఆశించిన మేరకు వృద్ధి నమోదైందని చెప్పారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, పెట్టుబడుల రాక,

- తరువాయి 2లో..



# ఉపరాష్ట్రపతి, కేంద్రమంత్రులతో లోకేష్ భేటీ



**న్యూఢిల్లీ జూన్ 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ తో నేడు ఏపి మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై వీరు చర్చించారు. ఈ సందర్భంగా లోకేశ్ వెంట కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఎంపీలు శ్రీకృష్ణదేవరాయలు, సానా సతీశ్, బైరెడ్డి శబరి ఉన్నారు. కాగా, రెండు రోజుల పర్యటన నిమిత్తం లోకేష్ గత రాత్రి ఢిల్లీ చేరుకున్నారు.. ఆయన నేడు , రేపు పలు కార్యక్రమాలలో పాల్గొననున్నారు. ఇక నేటి మధ్యాహ్నం 2 గంటలకు కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల శాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్, సాయంత్రం 4.30 గంటలకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, సాయంత్రం 5.30 గంటలకు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్‌తో లోకేశ్ సమావేశమై పలు అంశాలపై చర్చించనున్నారు.

**కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో లోకేష్ భేటీ**

న్యూఢిల్లీ: కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు, కేంద్ర సహకారంతో

- తరువాయి 2లో..





### కూటమి గెలిచాక వారిని ఊరు విడిచి
# వెళ్లిపోమన్నారు..

- పల్నాడు జిల్లా రెంటపాళ్లలో మాజీ సీఎం జగన్ పర్యటన
- ఆత్మహత్య చేసుకున్న ఉపసర్పంచ్ నాగమల్లేశ్వరరావు కుటుంబానికి పరామర్శ
- నాగమల్లేశ్వరరావును బెదిరించిన సీఐపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

**పల్నాడు జూన్ 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు దారుణంగా ఉన్నాయని, పల్నాడు జిల్లా, సత్తెనపల్లి మండలం, రెంటపాళ్ల గ్రామానికి చెందిన కోర్లకుంట వెంకటేశ్వరరావు కుటుంబానికి జరిగిన అన్యాయమే దీనికి నిదర్శనమని వైఎస్సార్

- తరువాయి 2లో..



## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి లోకేష్

**వెన్నా బాలకోటిరెడ్డి కుటుంబానికి జీవితాంతం అండగా ఉంటానని హామీ**



**అమరావతి జూన్ 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

కార్యకర్తే అధినేత అనే మాటను శిరసావహిస్తూ ఆపద వేళ వారికి అన్ని విధాల అండగా నిలుస్తున్నారు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్. గత ప్రభుత్వ పాలనలో వైసీపీ రౌడీ మూకల దాడిలో దారుణహత్యకు గురైన పల్నాడు జిల్లా రొంపిచర్ల మండల టీడీపీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ వెన్నా బాల కోటిరెడ్డి కుటుంబానికి పెద్ద కొడుకులా జీవితాంతం అండగా ఉంటాననే హామీని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నిలబెట్టుకున్నారు. దివంగత వెన్నా బాలకోటిరెడ్డి ఇంటిపై తీసుకున్న రుణాన్ని మంత్రి లోకేష్ తీర్చారు. ఆయన సతీమణి వెన్నా నాగేంద్రమ్మకు నెలనెలా ఆర్థికసాయం అందజేస్తూ ఇంటికి పెద్దకొడుకులా అండగా నిలిచారు. అలవాల గ్రామానికి చెందిన వెన్నా బాలకోటిరెడ్డి నాలుగు దశాబ్దాల పాటు పార్టీ కోసం కష్టపడి పని చేశారు. ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. దీనిని ఓర్చుకోలేని వైసీపీ గూండాలు అప్పటి వైసీపీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అండతో ఇంట్లో నిద్రిస్తున్న బలాకోటిరెడ్డిని

- తరువాయి 2లో..

## ఫోన్ ట్యాపింగ్ కేసీఆర్, జగన్ కుట్ర షర్మిల ధ్వజం

**విశాఖపట్నం జూన్ 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

తన ఫోన్‌ను ట్యాప్ చేశారని, ఇది అత్యంత దుర్మార్గమైన చర్య అని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ షర్మిల మండిపడ్డారు. ఈ వ్యవహారంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విశాఖలో నేడు మీడియాతో మాట్లాడుతూ, "ఇంత దుర్మార్గంగా వ్యవహరిస్తారా?" అంటూ వైఎస్ జగన్‌ను ఉద్దేశించి తీవ్ర స్వరంతో ప్రశ్నించారు. గత ప్రభుత్వాల హయాంలో తన ఫోన్‌ను నిరంతరం ట్యాప్ చేశారని ఆమె ఆరోపించారు. కేవలం రాజకీయ ప్రత్యర్థి అయినందుకే తన వ్యక్తిగత సంభాషణలను కూడా దొంగచాటుగా విన్నారని, ఇది వ్యక్తిగత గోప్యతకు తీవ్ర భంగం కలిగించడమే కాకుండా, ప్రజాస్వామ్య విలువలకు కూడా విఘాతమని ఆమె పేర్కొన్నారు. తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్

- తరువాయి 2లో..



### పోలీసుల అదుపులో
## కొడాలి నాని..



**అమరావతి జూన్ 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

మాజీ మంత్రి కొడాలి నానిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కోల్‌కతా నుంచి కొలంబో వెళ్తుండగా ఆయనను ఎయిర్‌పోర్టు పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఏపీలో నమోదైన కేసులో కొడాలి నానిపై లుకౌట్ నోటీసులు జారీ అయిన విషయం తెలిసిందే. దీంతో కోల్‌కతా ఎయిర్ పోర్టులో కొడాలి నానిని అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారని తెలుస్తోంది. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. కాగా కొడాలి నాని తీవ్ర అనారోగ్యంతో కొద్ది రోజులు హైదరాబాద్‌లో చికిత్స తీసుకున్నారు. అనంతరం ముంబై ఏషియన్ హార్ట్ కేర్ సెంటర్‌లో చేరారు. ఆ తర్వాత ఆయనకు గుండె సంబంధింత

- తరువాయి 2లో..

# ఇండోనేసియాలో బద్దలైన అగ్నిపర్వతం..

## వెనక్కి మళ్లిన ఎయిరిండియా విమానం

దిల్లీ: తూర్పు ఇండోనేసియాలోని లెవోటోబి లకి-లకి అగ్నిపర్వతం బద్దలవడంతో.. దానికి సమీపంలో బాలికి వెళ్లే ఎయిరిండియా విమానం వెనక్కి మళ్లింది. అక్కడి నుంచి తిరుగుపయనమైన విమానం బుధవారం దిల్లీకి సురక్షితంగా చేరుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. దీంతో భారత్, సింగపూర్, ఆస్ట్రేలియా వంటి దేశాల నుంచి బాలికి వచ్చే పలు అంతర్జాతీయ విమానాలను రద్దు చేసినట్లు తెలిపారు. అగ్నిపర్వతం విస్ఫోటనం కారణంగా ప్రయాణికుల భద్రతను దృష్టిలోపెట్టుకొని.. తూర్పు ఇండోనేషియాలోని నుసా టెంగారా ప్రావిన్స్‌లోని విమానాశ్రయాన్ని మూసివేసినట్లు వెల్లడించారు.






తూర్పు నుసా టెంగారా ప్రావిన్స్‌లోని లెవోటోబి లకి-లకి పర్వతం మంగళవారం విస్ఫోటనం చెందడంతో.. దాదాపు 11 కి.మీ. ఎత్తులో బూడిద ఎగసిపడినట్లు వోల్కనాలజీ అండ్ జియోలాజికల్ హజార్డ్ మిటిగేషన్ అధికారులు పేర్కొన్నారు. బుధవారం ఉదయం అగ్నిపర్వతంలో మళ్లీ విస్ఫోటనం సంభవించడంతో 1 కి.మీ. ఎత్తులో దట్టమైన బూడిద ఎగసిపడుతున్నట్లు తెలిపారు. ఈ విస్ఫోటనం కారణంగా అగ్నిపర్వతం సమీప గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు స్థానిక విపత్తు నిర్వహణ సంస్థ అధికారి అవీ హల్లన్ తెలిపారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని.. మాస్కులు ధరించి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చివరిసారిగా ఈ ఏడాది మేలో లకిలకి పర్వతం పలుమార్లు బద్దలయ్యిందని తెలిపారు.

### నిర్వహణ సమస్యలతో రద్దయిన మరో ఎయిరిండియా విమానం

విమానాల మళ్లింపులు, దిల్లీలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పలు నిర్వహణ సమస్యలతో మంగళవారం ముంబయి నుంచి లఖ్‌నవూకు వెళ్లే ఎయిరిండియా విమానాన్ని రద్దు చేసినట్లు విమానయాన సంస్థ తెలిపింది. ప్రయాణికులకు ఎయిర్‌పోర్టులో బస ఏర్పాటుచేసి, బుధవారం వారిని తమ గమ్యస్థానాలకు చేర్చడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లుచేస్తున్నట్లు పేర్కొంది.

# ఇరాన్ క్షిపణులను అడ్డుకునేందుకు..

# ఒక్క రాత్రికి రూ.2400కోట్ల ఖర్చు..!

**ఇరాన్ : ఇజ్రాయెల్-ఇరాన్ ఉద్రిక్తతలు నానాటికీ తీవ్రమవుతున్నాయి. ఈ యుద్ధంలో టెహ్రాన్ సైనిక మౌలిక సదుపాయాలను దెబ్బతీసి భారీ విజయం సాధించామని ఇజ్రాయెల్ చెబుతున్నప్పటికీ.. ప్రతిదాడులను అడ్డుకునేందుకు ఈ దేశం తీవ్రంగానే చెమటోడుస్తోంది. ఇప్పటికే 'ఐరన్ డోమ్'కు చిల్లుపడటంతో ఇరాన్ ప్రయోగించే క్షిపణులు కీలక ప్రాంతాల మీదకు దూసుకొస్తున్నాయి. దీంతో వాటిని అడ్డుకునేందుకు నెతన్యాహు సర్కారు భారీగా వెచ్చించాల్సి వస్తోందట. దీని గగనతల రక్షణ వ్యవస్థ నిర్వహణ కోసం ఒక్క రాత్రికి ఏకంగా 285 మిలియన్ డాలర్ల మేర (భారత కరెన్సీలో దాదాపు రూ.2400కోట్లు) ఖర్చు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఇజ్రాయెల్ ఇంటెలిజెన్స్ అంచనాలు తెలిసిన అమెరికా అధికారులను ఉటంకిస్తూ 'వాల్‌స్ట్రీట్ జర్నల్' కథనం ప్రచురించింది.**



ఇరాన్ అణు స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ గతవారం 'ఆపరేషన్ రైజింగ్ లయన్'ను చేపట్టిన సంగతి తెలిసిందే. దీంతో టెహ్రాన్ కూడా ప్రతిదాడులకు దిగింది. ఇప్పటివరకు దాదాపు 400 బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించినట్లు ఇరాన్ వెల్లడించింది. అత్యంత ఎక్కువ ఎత్తులో ప్రయాణించే ఈ క్షిపణులను ప్రతిఘటించేందుకు ఇజ్రాయెల్ రక్షణ దళాలు 'యారో సిస్టమ్'ను వినియోగిస్తున్నాయి. దీంతో పాటు డేవిడ్స్ స్లింగ్, అమెరికా సరఫరా చేసిన పాట్రియాట్స్, థాడ్ బ్యాటరీస్ వంటి అధునాతన లేయర్డ్ మిస్సైల్ డిఫెన్స్ వ్యవస్థలను రంగంలోకి దించాయి.

అయితే, వీటి నిర్వహణ ఖర్చు ఇప్పుడు ఇజ్రాయెల్‌కు తడిసి మోపడవుతున్నట్లు తెలుస్తోంది. క్షిపణి రక్షణ వ్యవస్థల ఆపరేషన్ల కోసం ఒక్క రాత్రికే 285 మిలియన్ డాలర్ల మేర ఖర్చవుతున్నట్లు ఇజ్రాయెల్ ఫైనాన్షియల్ డెయిలీ 'ది మార్కర్' అంచనా వేసింది. ఒక్క 'యారో సిస్టమ్' ద్వారానే 3 మిలియన్ డాలర్ల చొప్పున విలువైన ఇంటర్‌సెప్టర్లను ప్రయోగించి క్షిపణులను అడ్డుకుంటున్నారు.

ఈ యుద్ధం ప్రారంభమైన తర్వాత నుంచి దాదాపు ప్రతిరోజూ ఇరాన్ క్షిపణులు ప్రయోగిస్తూనే ఉంది. ఇదిలాగే మరిన్ని రోజులు కొనసాగిస్తే ఇజ్రాయెల్ గగనతల రక్షణ వ్యవస్థ నిల్వలు ప్రమాదంలో పడే అవకాశాలు కన్పిస్తున్నాయి. అమెరికా నుంచి సరఫరా గానీ, సాయం గానీ అందకపోతే.. ఇజ్రాయెల్ రక్షణ వ్యవస్థ 10-12 రోజుల్లోనే క్షీణిస్తుందని సమాచారం.

ఇరాన్ ప్రయోగిస్తున్న క్షిపణుల కారణంగా ఇజ్రాయెల్‌లోని పలు కీలక ప్రదేశాలు ధ్వంసమయ్యాయి. టెల్అవీవ్‌లోని ఐడీఎఫ్ ప్రధాన కార్యాలయం, హైఫా సమీపంలోని ప్రధాన చమురు శుద్ధి కేంద్రం, ఇజ్రాయెల్ ఇంటెలిజెన్స్ కేంద్రానికి సమీపంలో ఇరాన్ క్షిపణులు పడ్డాయి. ఈ దాడుల్లో ఇప్పటివరకు 24 మంది మరణించగా.. మరో 600 మంది గాయపడినట్లు నెతన్యాహు ప్రభుత్వం వెల్లడించింది.

# పాక్‌లో బాంబు పేలుడు.. పట్టాలు తప్పిన జాఫర్ ఎక్స్‌ప్రెస్

పాకిస్థాన్ : పాకిస్థాన్‌లో రైల్వే ట్రాక్‌పై బాంబు పేలుడు సంభవించింది. దీంతో అటుగా వెళ్తున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పింది. స్థానిక మీడియా ఈ విషయాన్ని ధ్రువీకరించింది. బుధవారం సింధ్ ప్రావిన్స్‌లోని జకోబాబాద్ వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. దీని కారణంగా మూడు అడుగుల గుంత పడిందని పోలీసులు తెలిపారు. రైలు మార్గంలో ఐఈడీ బాంబు అమర్చడం వల్ల పేలుడు సంభవించినట్లు తెలుస్తోంది. పేలుడు నేపథ్యంలో క్వెట్టా నుంచి పెషావర్‌కు వెళ్తున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్‌లోని ఆరు బోగీలు పట్టాలు తప్పాయి. ఈ ప్రమాదానికి సంబంధించిన మరింత సమాచారం తెలియాల్సి ఉంది.





కాగా.. ఇదే రైలు మార్చిలో హైజాక్‌కు గురైన సంగతి తెలిసిందే. పాక్‌లోని వేర్పాటువాద బలోచ్ మిలిటెంట్లు ఈ రైలును హైజాక్ చేశారు. అందులోని వందలాది మందిని బందీలుగా తీసుకొన్నారు. ఈక్రమంలో వారిని రక్షించడానికి వెళ్లిన పాక్ భద్రతాధికారును కూడా హతమార్చారు. ఆ తర్వాత పాక్ అధికారులు ఆపరేషన్ చేపట్టి బందీలను విడిపించారు.

# వాట్సాప్ వాడొద్దు.. మీ డేటా ఇజ్రాయెల్‌కు: ఇరాన్



ఇరాన్ :తమ దేశ ప్రజలు తక్షణమే స్మార్ట్‌ఫోన్ల నుంచి మెసేజింగ్ యాప్ వాట్సాప్‌ను తొలగించాలని ఇరాన్ సూచించింది. ఈమేరకు ఆ దేశ ప్రభుత్వ మీడియా సంస్థలో ఓ ప్రకటన విడుదల చేసింది. ప్రజల సమాచారాన్ని వాట్సాప్ సేకరించి ఇజ్రాయెల్‌కు పంపిస్తోందని పేర్కొంది. అయితే దీనికి సంబంధించి ఎటువంటి ఆధారాలను మాత్రం వెల్లడించలేదు.

దీనిపై వాట్సాప్ స్పందిస్తూ ప్రకటన జారీ చేసింది. " భవిష్యత్తులో మా సేవలు ప్రజలకు అందకుండా బ్లాక్ చేయడానికి ఇలాంటి తప్పుడు నివేదికలు సాకుగా ఉపయోగపడతాయని ఆందోళన చెందుతున్నాం. మేము మీ లొకేషన్లను ట్రాక్ చేయం. అంతేకాదు.. మీ కార్యకలాపాలకు సంబంధించిన లాగ్ కూడా ఉంచుకోం. వ్యక్తిగత మెసేజ్‌లను ట్రాక్ చేయం. మేము ఏ ప్రభుత్వంతోనూ పెద్దఎత్తున సమాచారాన్ని పంచుకోం" అని పేర్కొంది.

ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ పేరెంట్ కంపెనీ అయిన మెటానే వాట్సాప్‌కు కూడా యజమాని. ఇరాన్ ఇప్పటికే పలు సోషల్ మీడియా వేదికలను కొన్నేళ్ల నుంచి బ్లాక్ చేసింది. 2022లో ప్రభుత్వంపై ఆందోళనలు చెలరేగడంతో గూగుల్ ప్లే, వాట్సాప్‌పై కూడా నిషేధం విధించింది. చాలామంది వీపీఎన్‌ల సాయంతో దీనిని వాడారు. ఏడాదిక్రితమే ఈ నిషేధాన్ని ఎత్తేసింది. ఇరాన్‌లో ఇన్‌స్టా, టెలిగ్రామ్‌తోపాటు వాట్సాప్ కూడా అత్యంత పాపులర్ మెసేజింగ్ యాప్.

### మొబైల్స్ ట్రాక్ చేసి కీలక నేతల హత్యలు..

తమ దేశానికి చెందిన కీలక సైనిక జనరల్స్, అణు శాస్త్రవేత్తలను మట్టుబెట్టేందుకు ఇజ్రాయెల్ వారి సెల్‌ఫోన్లను ట్రాక్ చేస్తున్నట్లు ఇరాన్ ఇంటర్నేషనల్ మీడియా పేర్కొంది. గతంలో కూడా ఇస్మాయిలీ హనియే టెహ్రాన్‌లో అదేవిధంగా మట్టుబెట్టిందని పేర్కొంది. కొన్ని ప్రాంతాల్లో మొబైల్స్‌ను స్విచ్ఛాఫ్ చేసినా.. అవి వాటి లొకేషన్‌ను తెలియజేస్తాయని పేర్కొంది. ఇజ్రాయెల్ నిఘా నుంచి తప్పించుకోవడానికి యాంటీ ట్రాకింగ్ ఫోన్లు వాడాలని సూచించింది.

ఇరాన్ రాజధాని టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ చేసిన దాడుల్లో అత్యంత సీనియర్ సైనికాధికారి, ఇరాన్ సుప్రీంలీడర్ అయతొల్లా అలీ ఖమేనీ సన్నిహిత సలహాదారు అయిన అలీ షాద్మానీ మృతి చెందినట్లు ఇజ్రాయెల్ దళాలు వెల్లడించాయి. గతంలో ఇజ్రాయెల్ చేసిన దాడుల్లో సీనియర్ సైనికాధికారి అలీ రషీద్ మృతి చెందడంతో.. అలీ షాద్మానీని ఇటీవల యుద్ధ సమయంలో దళాల అధిపతిగా ఖమేనీ నియమించారు. షాద్మానీ రహస్య ప్రదేశంలో ఉండగా ఇజ్రాయెల్ దాడి చేసింది.

# ఎక్స్‌లో బాగా యాక్టివ్‌గా ఉన్నావ్..

## మేక్రాన్‌తో మోదీ సరదా సంభాషణ



కెనడా : జీ7 సదస్సులో పాల్గొనేందుకు భారత ప్రధాని నరేంద్ర మోదీ కెనడా వెళ్లిన సంగతి తెలిసిందే. ఈ పర్యటన నేపథ్యంలో ఆయన ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్‌ను కలిశారు. వెంటనే 'ఈ మధ్య నువ్వు కూడా ఎక్స్‌లో బాగా యాక్టివ్‌గా ఉన్నావ్' అని సరదాగా మాట్లాడుతూ.. మేక్రాన్‌ను ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. దీంతో ఆయన బిగ్గరగా నవ్వి, మీరు ఇక్కడికి ఎప్పుడు వచ్చారంటూ ప్రధానిని పలకరించారు. ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

నంతరం మేక్రాన్ ప్రధాని మోదీ మూడు దేశాల పర్యటనలకు సంబంధించిన వివరాల గురించి ఆయనతో చర్చించారు. వీరితో పాటు భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ కూడా ఉన్నారు. తన స్నేహితుడు, ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్‌తో విస్తృత శ్రేణి అంశాలపై చర్చలు జరపడం ఆనందంగా ఉందని ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.

ఇటీవల ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్, అతడి సతీమణి బ్రిగెట్టాకు సంబంధించిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వీరి విమానం ఇటీవల వియత్నాం రాజధాని హనోయ్‌లో దిగినప్పుడు ఒక అధికారి విమానం తలుపు తెరిచాడు. ఆ సమయంలో మెక్రాన్ ఎవరితోనో మాట్లాడుతున్నట్లు కనిపించింది. అంతలోనే ఎర్రని స్లీవ్స్ ధరించిన రెండు చేతులు మెక్రాన్‌ను నెట్టివేశాయి. ఆయన వెంటనే తలతిప్పి వెనక్కి జరిగారు. ఈ దృశ్యం రికార్డు అవుతున్నట్లు గమనించి చిరునవ్వుతో చేయి ఊపారు.

ఆ తరువాత ఫొటోల్లో మెక్రాన్, ఎర్రని జాకెట్ వేసుకుని బ్రిగెట్టా విమానం మెట్ల వరుసపై కనిపించారు. భార్య చేతిని పట్టుకోవడానికి మెక్రాన్ ప్రయత్నించినా ఆమె ఇష్టపడలేదు. తరువాత ఇద్దరూ కలసి మెట్లు దిగి ఎర్ర తివాచీ మీద పక్కపక్కనే నడిచారు. దీనికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దీనిపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సైతం మాట్లాడుతూ.. అలాంటివి జరిగేటప్పుడు తలుపులు వేసి ఉన్నాయో, లేదో చూసుకోవాలని మేక్రాన్‌కు సలహా ఇచ్చారు. ప్రస్తుతం ఆ ఘటనను ఉద్దేశించి ప్రధాని మోదీ, మేక్రాన్‌తో సరదాగా జోక్ వేయడంతో అది నెట్టింట వైరల్‌గా మారింది.






తెలుగురాష్ట్రం దినపత్రిక
https://epaper.teluguraastram.com
గురువారం 19 జూన్ 2025

## ప్రధాని మోదీ పాలనకు 11 ఏళ్లు.

-వెలిచేరు గ్రామంలో వికసిత భారత్ సంకల్ప సభ.





**ఆత్రేయపురం, జూన్ 18(తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వానికి 11 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా "వికసిత భారత్ అమృతకాలం సంకల్ప సభ" మంగళవారం ఆత్రేయపురం మండలం వెలిచేరు గ్రామంలో జరగింది. ఈ సమావేశాన్ని బీజేపీ మండల అధ్యక్షుడు యు. వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించగా, వికసిత భారత్ మండల కన్వీనర్ మోకా వెంకట సుబ్బారావు నేతృత్వం వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వికసిత భారత్ కన్వీనర్ మోకా వెంకట సుబ్బారావు, కో కన్వీనర్ ఎస్. సాదిక్ మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల వల్ల కోట్లాది మంది ప్రజలు లబ్ది పొందుతున్నారని తెలిపారు. ముఖ్యంగా గరీబ్ కళ్యాణ్ అన్న యోజన, ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన, పీఎం సురక్ష బీమా, పీఎం స్వనిధి వంటి పథకాల ద్వారా సామాన్య ప్రజలకు ఆర్థిక భద్రత కల్పించడంలో కేంద్రం ముందంజలో ఉందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే మోదీ పాలనకు లక్ష్యమని, వచ్చే సంవత్సరాల్లో దేశాన్ని వికసిత దేశంగా మలచే దిశగా కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా ఇన్‌చార్జ్ తమనంపూడి రామకృష్ణారెడ్డి, బీజేపీ రాష్ట్ర నేత పాలూరి సత్యానందం, కొత్తపేట నియోజకవర్గ కన్వీనర్ అయినవిల్లి సత్తిబాబు గౌడ్, యువమోర్చా రాష్ట్ర కార్యదర్శి కాలాబత్తుల చిన్నారి, అధికార ప్రతినిధి పాలు జయప్రకాశ్ నారాయణ, రాష్ట్ర ఓబీసీ మోర్చా కో కన్వీనర్ జీ. రాంబాబు, జిల్లా యువమోర్చా అధ్యక్షుడు ఈశ్వర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి తాడల సుబ్రహ్మణ్యం, లీగల్ సెల్ కన్వీనర్ అల్లు భాస్కరరావు, తణుకు కొండలరావు, ధూళిపాళ్ల కామేశ్వర శాస్త్రి, పడాల నాగేశ్వరరావు, దాకోజు సత్యనారాయణ, చిట్టినీడి రంగసాయి తదితరులు పాల్గొన్నారు. లబ్ధిదారులు తమ అనుభవాలను తెలియజేస్తూ కేంద్ర పథకాల వల్ల తమ జీవితాల్లో వచ్చిన మార్పులను వివరించారు.

## జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారిగా శ్రీనివాస్

**అమలాపురం, జూన్ 18, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



సమాచార పౌర సంబంధాల శాఖ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధికారిగా సి. హెచ్. శ్రీనివాస్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. బదిలీపై వెళ్లిన కె. లక్ష్మీనారాయణ స్థానంలో శ్రీనివాస్ నియమితులయ్యారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ ప్రజా సంబంధాల వ్యాప్తికి బహుళ మీడియా వ్యవస్థలైన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ ప్రచార మాధ్యమాల ద్వారా సమర్థవంతమైన ప్రచారం చేస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా వ్యవహరించడంలో ముఖ్య భూమిక పోషించాలని సూచించారు. ప్రభుత్వ విధానాలు, ప్రణాళికలు, సంక్షేమం, అభివృద్ధి కోసం ఉద్దేశించిన కార్యక్రమాలపై అన్ని వర్గాల ప్రజల్లో అవగాహన కల్పిస్తూ అర్హులైన లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకునేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఒక వైపు ప్రభుత్వ విధానాలు, కార్యక్రమాల గురించి ప్రజలకు తెలియజేయడం, మరో వైపు ప్రభుత్వ తన విధానాలు, కార్యక్రమాలపై ప్రజల స్పందనను ప్రభుత్వానికి తెలియజేయాల్సిన బాధ్యత సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బదిలీపై వెళ్లిన డి.ఐ.పి.ఆర్.ఓ కె.లక్ష్మీ నారాయణ, డివిజనల్ పి.ఆర్.ఓ వి.వి.రామిరెడ్డి, సిబ్బంది నాగరాజు, నరసింహారావు, పి.విఘ్నేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్ఎన్ఎల్ ఇంటర్నెట్ సేవలకు అంతరాయం

**ఎటపాక, జూన్ 18(తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



మండల పరిధిలోని పలుగ్రామాల్లో ఐదు రోజులుగా బిఎస్ఎన్ఎల్ సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. నల్లకుంట, వీసాపురం గ్రామ పంచాయితీ పరిధిలో నెట్ వర్క్ లేకపోవడం తో పౌర సేవలకు అంత రాయం ఏర్పడింది ప్రభుత్వ పథకాలు, రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకునేందుకు వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సేవలను పునరుద్ధించాలని ప్రజలు కోరుతున్నారు.

## అమలాపురం పట్టణంలోని వాటర్ హౌస్ ను పరిశీలించిన గౌరవ ఎమ్మెల్యే శ్రీ అయితాబత్తుల ఆనందరావు





**అమలాపురం జూన్ 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):**

అమలాపురం పట్టణంలోని వాటర్ హౌస్‌ను ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, ఆముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, మాజీ బొర్రా ఈశ్వరరావు , అశెట్టి ఆదిబాబు , వలవల శివరావు గారు, భాస్కర్ల రామకృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు



## అమలాపురం పట్టణంలోని హిందూ శ్మశానవాటికను పరిశీలించిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు







**అమలాపురం జూన్ 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):**

అమలాపురం పట్టణంలోని హిందూ శ్మశానవాటికను గౌరవ ఎమ్మెల్యే శ్రీ అయితాబత్తుల ఆనందరావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు గారు, ఆముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు గారు, మాజీ బొర్రా ఈశ్వరరావు గారు, అశెట్టి ఆదిబాబు గారు, వలవల శివరావు గారు, భాస్కర్ల రామకృష్ణ గారు మరియు తదితరులు పాల్గొన్నారు

## మానవీయ కోణంలో కొల్లేరు సమస్యకు పరిష్కారం చూపండి

-కేంద్ర కమిటీకి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి

**ఏలూరు, జూన్ 18, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



దీర్ఘకాలికంగా నెలకొన్న కొల్లేరు సమస్యకు మానవీయ కోణంలో శాశ్వత పరిష్కారం చూపించాలని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్ర కమిటీకి విజ్ఞప్తి చేశారు. కొల్లేరు సమస్యను అధ్యయనం చేసేందుకు మూడు రోజుల పర్యటనలో భాగంగా ఏలూరు కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో బుధవారం వినతులు స్వీకరించిన సెంట్రల్ ఎంపవర్మెంట్ కమిటీకి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తన కార్యాలయం ప్రతినిధుల ద్వారా సమగ్ర నివేదిక సమర్పించారు. కొల్లేరు ప్రాంత వాసులు తమ జీవనోపాధి కొరకు వారి కోరిక మేరకు జిరాయితి, డి. ఫామ్ పట్టా, మత్స్యకారుల సొసైటీ భూములు, గ్రామాల్లో మంచినీటి చెరువులు, పశువుల చెరువులు, నివేశన స్థలాలు, స్మశాన వాటికలు, ఆటస్థలాలు, ఆసుపత్రులు, ప్రభుత్వ పాఠశాలలు, ఇతర సామాజిక అవసరాలకు సంబంధించిన భూములను పక్షుల అభయారణ్యం నుంచి తొలగించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తన నివేదికలో కోరారు. కొల్లేరు ప్రాంత వాసులు, రైతుల మనోభావాలను గౌరవిస్తూ వారికి తగిన న్యాయం చేయాలని తన నివేదిక ద్వారా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విన్నవించారు.

## ఈనెల 21 నుంచి 30వ తేదీ వరకు ఎన్.సి.సి. క్యాడెట్ల శిక్షణా కార్యక్రమం



**ఏలూరు,జూన్18,(తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఎన్.సి.సి క్యాడెట్ల వార్షిక శిక్షణా కార్యక్రమం ఈనెల 21 నుంచి 30వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఎన్.సి.సి. కమాండింగ్ ఆఫీసర్ ఒక ప్రకటనలో తెలిపారు. వట్లూరులోని సర్. సి.ఆర్.రెడ్డి కళాశాలలో ఈనెల 21 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించే వార్షిక శిక్షణా క్యాంప్ లో 450 మంది ఎన్.సి.సి. క్యాడెట్లు పాల్గొంటారన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుచేసే రైతులకు పూర్తిస్థాయిలో ప్రభుత్వం సహకరిస్తుంది

## -జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయిలో మోనాటరింగ్ కమిటీ ఏర్పాటు.-పెదవేగిలోని ఆయిల్ ఫామ్ పరిశోధనా కేంద్రాన్ని సందర్శించిన రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహార్



ఏలూరు, జూన్, 18, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఏలూరు జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు పెద్దఎత్తున ప్రోత్సహించే దిశగా ఈఏడాది 15 వేల హెక్టార్లలో ఆయిల్ ఫామ్ పంట విస్తరించాలనే లక్ష్యంగా ప్రణాళిక సిద్ధం చేశామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖామంత్రి, జిల్లా ఇన్ చార్జి మంత్రి నాదెండ్ల మనోహార్ తెలిపారు. బుధవారం పెదవేగిలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ పామ్ పరిశోధన కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయిల్ ఫామ్ పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్తలు, రైతులు మరియు ఆయిల్ ఫామ్ కంపెనీ ప్రోసెసర్లతో ఆయిల్ ఫామ్ పరిశోధనా, అభివృద్ధి కార్యకలాపాలను మంత్రి నాదెండ్ల మనోహార్ సమీక్షించారు. కొత్త అధిక దిగుబడినిచ్చే రకాలు, కోకో వంటి అంతర్ పంటల అవగాహన డెల్టా భూముల్లో ఆయిల్ ఫామ్ ప్రోత్సహించడం వరి, పొగాకు, తదితర పంటల నుండి పంట వైవిద్యీకరణ ఆయిల్ పామ్ లో యాంత్రీకరణను ప్రోత్సహించడం మొదలైన వాటిపై సమావేశంలో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోనే పెదవేగిలోని ఆయిల్ పామ్ పరిశోధనా కేంద్రం ఉన్నతమైన స్ధానంలో ఉందన్నారు. ఈ కేంద్రం ద్వారా అనేక మంది రైతులకు ఆయిల్ ఫామ్ ప్రోసెసర్లకు ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు. ఈ కేంద్రంలో దాదాపు 29 మంది శాస్త్రవేత్తలు ఉన్నారన్నారు. చక్కటి మౌలిక సదుపాయాలతో ఏలూరు జిల్లాలో ప్రత్యేకంగా పెదవేగి మండలంలో 250 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ పంట పరిశోధన, టిషఉ్యకల్చర్ తదితర అంశాలు జరుగుతున్నాయన్నారు. ఇక్కడ రైతాంగానికి ఎక్కువ దిగుబడులు వచ్చే ప్రక్రియను, వివిధ పరిశోధనలను సంస్ధ డైరెక్టర్ డా. కంచర్ల సురేష్ లోతుగా వివరించడం జరిగిందన్నారు. ప్రధానంగా ఉన్న 5 కంపెనీల ప్రతినిధులతో, శాస్త్రవేత్తలతో సుదీర్ఘంగా ఆయిల్ ఫామ్ పంటసాగుపై సమీక్షించడం జరిగిందన్నారు. రైతాంగం పంటసాగులో ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించామన్నారు. అభివృద్ధిలో జిల్లాను 5వ స్ధానం నుంచి 3 వ స్ధానంకు తీసుకువెళ్లేందుకు కృషిచేస్తున్నామన్నారు. జిడిపి పెరిగేందుకు ఉధ్యానశాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ పంట మరింత విస్తరించాలని, రైతులను ప్రోత్సహించే విషయంపై గౌ. ముఖ్యమంత్రి సమక్షంలో అనేక సందర్భాల్లో చర్చించడం జరిగిందన్నారు. ఈఏడాది 5 వేల హెక్టార్ల నుండి 15 వేల హెక్టార్లకు ఆయిల్ ఫామ్ సాగు చేపట్టాలని టార్గెట్ గా నిర్ణయించామన్నారు. దెందులూరు శాసన సభ్యులు చింతమనేని ప్రబాకర్ ఆయిల్ ఫామ్ పంటసాగులో పంట సమస్యలను వివరించారని, డెల్టా ప్రాంతంలో కూడా ఆయిల్ ఫామ్ పంట సాగును ప్రోత్సహించేందుతు చర్యలు తీసుకోవాలని కోరారన్నారు. పంటసాగులో రైతులు ఎదుర్కొంటున సమస్యల పరిష్కారంలో, క్షేత్రస్ధాయిలో వాస్తవ సమాచారం అందరితో పాలుపంచుకోవడంలో కొంత జాప్యం కనబడుతుందన్నారు. దీనిని పరిష్కరించేందుకు జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్ధాయిలో మోనాటరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. రైతు సహాయకేంద్రంలో సిబ్బంది, క్షేత్రస్ధాయిలో పర్యటించే హార్టికల్చర్ ఫీల్డ్ విస్తర్ణాధికారులతో పాటు ప్రధానమైన 5 ప కంపెనీల ప్రతినిధులు పెదవేగి ఆయిల్ ఫామ్ పరిశోదన కేంద్రం సహకారంతో శిక్షణా కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ప్రతినెలా ఒక సమావేశం ఏర్పాటుచేసి సమస్యలు ఏమైనా ఉంటే వాటి పరిష్కారం కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పురుగుల నివారణకు ఎటువంటి ఎరువులు వినియోగించాలి, డ్రిప్ ఇరిగేషన్ తదితర అంశాలపై కూడా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం చాలా దారుణంగా ఆయిల్ ఫామ్ కు ఒక రూపాయి కూడా సబ్సిడీ ఇవ్వకుండా రైతులను మోసం చేసిందని, అదే విధంగా ఆయిల్ ప్రొడ్యూసర్లను కూడా మోసం చేసి సుమారు రూ. 54 కోట్లు బకాయిలు పెట్టిందని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి ఎంతవరకు ప్రభుత్వం తరపున నిలబడగలమో పరిశీలిస్తామన్నారు. ఇటువంటి పొరపాటు ఇక జరుగకుండా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఆధునిక వ్యవసాయ పరికరాలు, రైతులు కష్టపడి తెచ్చుకున్న మొక్కలకు సంబంధించి రైతులకు అందించాల్సిన సబ్సిడిలో ఎటువంటి జాప్యం లేకుండా నూరుశాతం కూటమి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమాన్ని అద్భుతంగా చేసుకోగలిగితే డెల్టా ప్రాంతంలో కూడా ఆయిల్ ఫామ్ సాగును విస్తరించుకొవడంతోపాటు ఇతర జిల్లాల్లో కూడా రైతులను ప్రోత్సహించేందకు వీలు కలుగుతుందన్నారు. అదే విధంగా 2027వరకు ఉన్న జాతీయ ఆయిల్ మిషన్, ప్రధానమంత్రి నరేంద్రమోడి ఆలోచనలు మేరకు ఖచ్చితంగా ఆంధ్రప్రదేశ్ ఆయిల్ ఫామ్ సాగులో దేశంలో సింహభాగంలో నిలుస్తుందన్నారు. కేంద్రం నుండి రావల్సిన సబ్సిడీలను ప్రోత్సహక విధానాన్ని అందిపుచ్చుకుని మన ప్రాంతంలో మెరుగైన ఆయిల్ ఫామ్ సాగును తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తామన్నారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ జిల్లాలో పెదపాడు తదితర డెల్టా ప్రాంతంలో కూడా వరికి ప్రత్యమాయంగా ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించాలన్నారు. ఈ ప్రాంతాల్లో ఆయిల్ ఫామ్ సాగుకు మంచి డిమాండ్ ఉందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఆయిల్ పామ్ పంట సాగులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే ప్రభాకర్ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, పెదవేగి ఆయిల్ ఫామ్ పరిశోదనా కేంద్రం డైరెక్టర్ కంచర్లసురేష్, జిల్లా ఉధ్యానశాఖ అధికారి ఎస్. రామ్మోహన్ , పలువురు శాస్త్రవేత్తలు, ఆయిల్ ఫామ్ కంపెనీలు ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.



# డి.ఆర్ డిపోలో సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి

**- ప్రతి ఒక్కరికి నిత్యావసర సరుకులు అందేలాచూడాలి:- రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్:**



పాడేరు,జూన్18, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం మినుములూరు జీసీసీ డి ఆర్ డిపోను రాష్ట్ర జీసీసీ చైర్మన్,మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ తనిఖీ చేసారు.ఈ సందర్బంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు డి ఆర్ డిపోలు నిత్యం అందుబాటులో ఉండాలి నిత్యావసర సరుకులు ప్రజలకు కావలసిన ప్రతి వస్తువు సౌలభ్యంగా వస్తువులు అందేలా చూడాలి నెలకు ఒకటవ తారీకు నుండి పదిహేను రోజులు సరఫరా చేయడానికి డిపోలో ఉన్న ప్రజకు నిత్యావసర సరుకులు అందించాలని ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రతి రోజు డిపో తెరిచి ఉంచేలా చూడాలని అలాగే రెషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి కావలసిన సరుకులు అందించాలని నిత్యావసర సరుకులు డిపోలో నిత్యం ఉండేలా చూడాలని ప్రతి వస్తువుకు ఇన్వాయిస్ ఉండాలని ప్రతి రోజు సెల్ చేసిన సరుకు రిజిస్టార్ లో నమోదు చేయాలనీ రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు.ఈ కార్యక్రమంలో పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి,జీసీసీ డైరెక్టర్ బొర్రా నాగరాజు,టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుళ్ళి సుబ్బారావు,మినుములూరు సర్పంచ్ లంకెలచిట్టెమ్మ,రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ సాగరసుబ్బారావు,దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి,అండీభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, క్లస్టర్ ఇంచార్జి త్రినాధ్,టీడీపీ యువ నాయకులు బుక్క జగదీశ్, తదితరులు పాల్గొన్నారు.

# 2028 నాటికి శత శాతం సేంద్రీయ వ్యవసాయం:

## -జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్:

పాడేరు,జూన్18, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)





జిల్లాలో 2028 నాటికి శత శాతం సేంద్రీయ వ్యవసాయం సాగు చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. రైతులకు అందించిన వ్యవసాయ యంత్ర పరికరాలను సద్వినియోగం చేసుకుని వ్యవసాయ రంగంలో గణనీయమైన ప్రగతి సాధించాలన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం రాయితీపై వ్యవసాయ పరికరాల పొందిన రైతులు, వ్యవసాయాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయాల పరిధిలో మెకనైజేషన్ ఆంతర్యం లేకుండా సర్వే చేసి ఎంత మేరకు వ్యవసాయ పరికరాలు అవసరమైవుతాయో ప్రణాళికలు తయారు చేయాలని సిద్ధం చేయాలని పేర్కొన్నారు. ఎంత మంది రైతులు సేంద్రీయ వ్యవసాయం చేస్తున్నారు ? పంటలకు యూరియా, పొటాషియం, పురుగుల మందులు ఎంత మంది వినియోగిస్తున్నారని రైతులను అడిగి తెలుసు కున్నారు. వ్యవసాయ పరికరాలు రాయితీ పై ప్రభుత్వం అందిస్తుందని రైతులకు ఎలా తెలిసిందని ఆరా తీసారు. సేంద్రీయ వ్యవసాయంపై రైతులు అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ ఏడాది 30 వేల ఎకరాల్లో కాఫీ తోటల పెంపకానికి చర్యలు చేపట్టామన్నారు. నీడ తోటలకు మద్ది, నేరేడు, పనస మొక్కలను రైతులకు ఉపాధి హామీ పథకంలో పంపిణీ చేస్తామన్నారు.భూములున్న రైతులు కాఫీ సాగును విస్తరించాలని సూచించారు. జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి.ఎస్.నంద్ మాట్లాడుతూ 351 మంది రైతులకు రూ.1.26 కోట్ల విలువైన వ్యవసాయ పరికరాలను పంపిణీ చేసామన్నారు. 95 మంది రైతులకు తైవాన్ స్ప్రేయర్లు,29 మందికి ట్రాక్టర్లు, 59 మంది పవర్ టిల్లర్లు, 13 బ్రెష్ కట్టర్లు, 155 మందికి పవర్ వీడర్లను 50 శాతం రాయితీపై అందించడం జరిగిందన్నారు. అనంతరం రైతులకు వరి విత్తనాలను పంపిణీ చేసారు.ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, అరకు వ్యాలీ, పాడేరు, వి. మోహనరావు, ఝాన్సీ లక్ష్మి, ఎం. వి. శ్రీనివాస్, డి పి ఎం ఎస్.జె.వి. రామ మోహనరావు, కుమార్. డిపిఎ? ఎల్.భాస్కరరావు, జీవివి విజయ మండల వ్యవసాయాధికారులు, గిరిజన రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# జిందాల్ లిమిటెడ్ రిటైలర్ మీట్ మిలాప్ సమావేశం




భీమవరం జూన్ 18, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ప్రముఖ డౌన్ స్ట్రీమ్ స్టీల్ ఉత్పత్తుల తయారీదారులలో ఒకటైన జిందాల్ (ఇండియా) లిమిటెడ్ ఏలూరులో మిలాప్ అనే రిటైలర్ల సమావేశాన్ని నిర్వహించారు. భారతదేశం అంతటా తన భౌగోళిక ఉనికిని మరింత బలోపేతం చేయాలనే జిందాల్ లిమిటెడ్ వ్యూహానికి అనుగుణంగా ఈ కార్యక్రమంలో కంపెనీ తన అధునాతన పూతతో కూడిన స్టీల్ ఉత్పత్తుల శ్రేణిని ప్రదర్శించింది. వివిధ పరిశ్రమల నిర్దిష్ట డిమాండ్లను తీర్చడానికి రూపొందించబడింది. 60 మంది రిటైలర్లు హాజరయ్యారు. కంపెనీ జిందాల్ న్యూకలర్ గురించి రిటైలర్లకు తెలియజేసారు. ఇది ప్రీమియం పూతతో కూడిన స్టీల్ ఉత్పత్తుల పరాకాష్టను సూచిస్తుందని, ఇది అధునాతన సాంకేతికత, సౌందర్య బహుముఖ ప్రజ్ఞ దీర్ఘకాలిక మన్నిక కలయికను అందిస్తుందని జిందాల్ (ఇండియా) లిమిటెడ్ సభ్యులు తెలిపారు.

# హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్ స్కూల్ ను ఏర్పాటు

**- బ్యాచ్ 16 మంది చొప్పున 32 రోజులపాటు శిక్షణ ..ఆర్టీసి డిపో మేనేజర్ సత్యనారాయణ మూర్తి**



భీమవరం జూన్ 18, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్ స్కూల్ ను ఏర్పాటు చేస్తున్నట్లు భీమవరం డిపో మేనేజర్ పిఎన్ సత్యనారాయణ మూర్తి తెలిపారు. బుధవారం భీమవరం ఆర్టీసీ డిపోలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తేలికపాటి లైసెన్స్ కలిగి ఉన్నవారికి ఏపీఎస్ ఆర్టీసీ శుభవార్త అని, భారీ వాహన రంగంలో డ్రైవర్ల కొరతను దృష్టిలో ఉంచుకొని ఆర్టీసీ హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్ స్కూల్ సర్టిఫికెట్ తో లైట్ మోటార్ వెహికల్ లైసెన్స్ ను హెవీ లైసెన్ గా పొందటానికి నిపుణులతో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. బ్యాచ్ కు16 మందికి 32 రోజులపాటు శిక్షణ అందిస్తున్నామని, మొదటి బ్యాచ్ పూర్తి అయిన తరువాత రెండో బ్యాచ్ ప్రారంభమవుతుందన్నారు. శిక్షణకు లైట్ మోటర్ వెహికల్ లైసెన్స్ పొంది ఏడాది కాలం అయివుండాలని, హెవీ వాహన లైసెన్స్ కొరకు ఎల్ఎల్ఆర్ తీసుకొని ఉండాలని, కనీస వయస్సు 20 సంవత్సరాలు దాటి ఉండాలని అన్నారు. త్వరలో డ్రైవింగ్ క్లాసులు ప్రారంభిస్తున్నామని అన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మరిన్ని వివరాలకు 73829 24754 కు సంప్రదించాలని అన్నారు. అసిస్టెంట్ మేనేజర్ వై సురేష్, ట్రైనర్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లికి వందనం వల్ల ప్రతి తల్లి సంతోషంగా ఉన్నారు

**-తల్లికి వందనంపై వైసీపీ పార్టీ విమర్శలను ఖండిస్తున్నా**

**-రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్:**



పాడేరు,జూన్18, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

తల్లికి వందనం పై వైసీపీ పార్టీ విషం చీమ్ముతున్నారని..ప్రతి తల్లి సంతోషంగా ఉండేలా తల్లికి వందనం అమలు చేస్తుందనిరాష్ట్ర జీసీసీ చైర్మన్ మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు.అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు జిల్లా కేంద్రం తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చైర్మన్ శ్రావణ్ మాట్లాడారు.తల్లికి వందనం పై వైసీపీ పార్టీ విషం చీమ్ముతున్నారని ప్రతి తల్లి సంతోషంగా ఉండేలా తల్లికి వందనం అమలు చేస్తున్నామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని టీడీపీ కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. గతంలో వైసీపీ ప్రభుత్వంలో అమ్మఒడి ద్వారా ఒక కుటుంబానికి ఒక్కరికే ఇచ్చేవారని కానీ టీడీపీ కూటమి చంద్రబాబు ప్రభుత్వంలో ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్న తల్లికి వందనం అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వని కె దక్కిందన్నారు. గతంలో వైసీపీ పార్టీ నేతలు తప్పుడు ప్రచారాలు చేస్తూ విద్యార్థులకు తీరని ద్రోహం చేసారన్నారు. ఎన్నికలో ఇచ్చిన హామీ అమలులో భాగంగా సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేష్ మాటలను నిలబెట్టుకున్నారని.. పిల్లల స్కూల్ ఫిజులకు అప్పులు చేయకుండా తల్లికి వందనం ద్వారా ఫిజులు కట్టుకుంటున్నారని శ్రావణ్ అన్నారు. షరతులు లేకుండా ప్రతి ఒక్కరికి తల్లికి వందనం ఇవ్వడం వల్ల ప్రతి కుటుంబం ప్రతి తల్లి సంతోషంగా ఉన్నారని వైసీపీ ప్రభుత్వం జగన్ పాలనలో 42 లక్షల మందికి మాత్రమే అమ్మఒడి వై సి పి ప్రభుత్వం ఇచ్చారని కానీ కూటమి ప్రభుత్వంలో 67.27 లక్షల మంది విద్యార్థి తల్లుల ఖాతాల జమ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు.తల్లికి వందనం తో ప్రభుత్వం 10వేల కోట్లు మేర ఖర్చుచేస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుందని విద్యార్థులు వారి తల్లితండ్రులు సంతోషంగా ఉంటే వైసీపీ పార్టీ నేతలు నిప్పులు పోసుకుంటున్నారని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ఘాటుగా విమర్శించారు.ఈ కార్యక్రమంలో బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీలు సాగర సుబ్బారావు, అడికటియ తిరుపతి రావు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి,శోభకోట సర్పంచ్ పలాసీ శశి భూషణం నాయుడు, అండీభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, మాదేలా సర్పంచ్ వంతలా శ్రీనివాసరావు, పద్మపురం ఎంపీటీసీ కిల్లో సాయిరాం క్లస్టర్ ఇంచార్జి త్రినాధ్, మాజీ సర్పంచ్ నరంజి ప్రసాద్,అరకు అసెంబ్లీ తెలుగు యువత ఆర్గనైజషన్ సెక్రటరీ కర్జా అచ్చిబాబు, టీడీపీ నాయకుడు కిల్లో లైకోన్,నాయుడు,రామారావు, చట్టు అప్పలరాజు,కామేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 21న భీమవరంలో వైఎస్సార్ సీపీ విస్తృత స్తాయి సమావేశం

**- ప్రతి కార్యకర్తను కలుపుకుని పార్టీని బలోపేతం చేస్తాం-21న జరిగే సమావేశానికి ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ హాజరు .. ఇన్ ఛార్జ్ వెంకట్రాయుడు**



భీమవరం జూన్ 18, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఈనెల 21న భీమవరం నరసయ్య అగ్రహారంలో వైఎస్సార్ సీపీ భీమవరం నియోజవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు పార్టీ భీమవరం ఇన్ ఛార్జ్ చినిమిల్లి వెంకటరాయుడు తెలిపారు. బుధవారం రాయలంలో వారి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి ఎమ్మెల్సీ, పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్ బొత్స సత్యనారాయణ, 6 నియోజక వర్గాల ఇన్ ఛార్జ్ లు, జిల్లా నాయకులు హజరవుతున్నారని తెలిపారు. ప్రతి కార్యకర్తను కలుపుకుని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, భీమవరం నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ పార్టీ అభివృద్ధికి శక్తివంచనతో చిత్తశుద్ధితో పని చేస్తానని అన్నారు. 21న భీమవరం కోడవల్లి రోడ్ లోని కేఎస్ రాజు ఫంక్షన్ హాల్లో ఉదయం 10 గంటలకు భీమవరం నియోజవర్గ విస్తృతస్థాయి సమావేశం తోపాటు ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. పార్లమెంట్ ఇన్ ఛార్జ్ గూడూరి ఉమాబాల, పట్టణ అధ్యక్షుడు గాదిరాజు రామరాజు, కామన నాగేశ్వరరావు, మేడిద జాన్సన్ మాట్లాడుతూ పార్టీ బలోపేతమే లక్ష్యంగా ఇన్ ఛార్జ్ లతో కలసి పని చేస్తామని అన్నారు. కార్యక్రమంలో ఏఎస్ రాజు, కోడె యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# భూ కబ్జాలు ఆక్రమణలు నిజమే

## -స్థానిక అధికారులు కలెక్టర్ ను తప్పుదారి పట్టిస్తున్నారు- ప్రజా సంఘాల ఆరోపణ



**చీరాల, జూన్ 18 (తెలుగు రాష్ట్రం విలేకరి):** వేటపాలెం మండలంలో కరకట్టలు నివేశన స్థలాలు భూ కబ్జాలకు గురవుతున్నాయని, స్థానిక రెవిన్యూ పంచాయతీరాజ్ అధికారులు జిల్లా ఉన్నతాధికారులను తప్పుదారి పట్టిస్తున్న ఫలితమే ఇటీవల వేటపాలెం తహసిల్దార్ విధులనుండి తొలగించబడ్డారని అధికారులు ప్రజా సమస్యలపై బాధ్యతతో వ్యవహరించాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి.ప్రజా సంఘాల ప్రతినిధి శీలం రవికుమార్ మాట్లాడుతూ వేటపాలెం మండలంలోని చల్లారెడ్డిపాలెం గ్రామపంచాయతీ పరిధిలో దత్తక్షేత్రం కాలనీ చేనేతపురి కాలనీలలో నీవేశన స్థలాలు కబ్జా వేటపాలెం స్ట్రైట్ కట్ కరకట్టలు ఆక్రమణ జరిగిన విషయమై రెవెన్యూ పంచాయతీరాజ్ అధికారులు జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులకు తప్పుడు నివేదికల ద్వారా తప్పుదారి పట్టిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపణలను నివృత్తి చేసుకోవడానికి వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులతో నిజనిర్ధారణ కమిటీగా ఏర్పడి క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందన్నారు. కరకట్టలు కరిగిపోయాయని ఇసుక మట్టి అక్రమ రవాణాలో స్థానిక రెవెన్యూ, పోలీస్ అధికారుల పాత్ర కూడా ఉందని ఇసుక అక్రమ రవాణా విషయంలో సమగ్రంగా దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. వేటపాలెం స్ట్రెయిట్ కట్ ఆక్రమణ జరిగింది నిజమేనని కరకట్ట పరిశీలన కొరకు వెళ్లిన సమయంలో జిల్లా సర్వే టీం సర్వే నిర్వహిస్తోందని కరకట్ట ఆక్రమించి ఇనుప కంచెలతో ఫెన్సింగ్ వేసి మామిడి మొక్కలు పెంచుతున్న విషయం వాస్తవమేనని అయితే అధికారులు ఫెన్సింగ్ తొలగించినట్లుగా జిల్లా కలెక్టర్ కు నివేదికలు ఇచ్చినట్లుగా సమాచారం ఉందని, స్థానిక పంచాయతీరాజ్ రెవిన్యూ అధికారులు జిల్లా ఉన్నతాధికారులను తప్పుదారి పట్టిస్తున్నారని ఈ విషయం కలెక్టర్ గమనించాలని వారు పేర్కొన్నారు. వేటపాలెం మండలంలో భూకబ్జాలను అక్రమాలను ఆక్రమణలను కట్టడి చేసి ఇప్పటివరకు జరిగిన రెవిన్యూ శాఖ వ్యవహారాలపై సమగ్రంగా దర్యాప్తు చేసినట్లయితే కోట్ల రూపాయల కుంభకోణం బహిర్గతం అవుతుందని వారు ఆరోపించారు.రాష్ట్ర చేనేత జన సమాఖ్య అధ్యక్షులు దేవన వీర నాగేశ్వరరావు మాట్లాడుతూ, అధికారులు చిత్తశుద్ధితో చేనేతపురి కాలనీలో నీవేశనా స్థలాలను క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి సర్వే నిర్వహిస్తే నిజమైన లబ్ధిదారులకు గుర్తించి, నకిలీలను తొలగిస్తే వివిధ దశలో నిర్మించిన ప్రభుత్వ గృహాలు సుమారు 500 మందికి పైగా మంజూరు చేసే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ ఈ విషయమై దృష్టి సారించాలని కోరారు. దత్తక్షేత్రం కాలనీ, చేనేతపురి, జగనన్న కాలనీ లలో కలిపి మొత్తం రెండు వేల కుటుంబాలు నివాసయోగ్యమైనప్పటికీ, దశాబ్దాలుగా ఇక్కడ ప్రజలు నివసిస్తున్నప్పటికీ ఇప్పటివరకు ప్రభుత్వం స్మశాన వాటికకు భూమి కేటాయించకపోవడం అధికారుల బాధ్యత రాహిత్యానికి నిదర్శనం అన్నారు. తక్షణమే రెవెన్యూ అధికారులు స్పందించి స్మశాన భూమిని కేటాయించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. నిజనిర్ధారణ కమిటీలో చీరాల నియోజకవర్గ అభివృద్ధి సాధన సమితి ప్రతినిధులు దేవరపల్లి కోటేశ్వరరావు, ఆల్ ఇండియా బహుజన సమాజ్ వాది పార్టీ ప్రతినిధి పఠాన్ కలామ్, సీనియర్ సిటిజన్స్ ఫోరం ప్రతినిధులు గాదె హరిహరరావు, అత్తులూరి రామారావు, రాష్ట్ర చేనేత జన సమాఖ్య ప్రతినిది గుంటూరు మల్లికార్జున్, బీసీ ఫెడరేషన్ నాయకులు ఊటుకూరు వెంకటేశ్వర్లు, ఏఐటియుసి నాయకులు అచ్యుతుని బాబురావు తదితరులు ఉన్నారు

## పోలవరం వద్దకు భారీ ట్రాన్స్ఫార్మర్!




**పోలవరం, జూన్ 18 (తెలుగు రాష్ట్రం విలేకరి):** పోలవరం ప్రాజెక్టుకు అనుబంధంగా నిర్మిస్తున్న 960 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ కోసం 100 మెగా వోల్ట్ ఆంపియర్ సామర్థ్యం గల భారీ ట్రాన్స్ఫార్మర్ను కేరళ ప్రభుత్వం, టెక్, ఎన్టీపిసి సంయుక్తంగా తయారు చేశాయి. మంగళవారం దీన్ని తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మీదుగా దేవీపట్నం మండలం అంగుళూరులోని జలవిద్యుత్ కేంద్రానికి తరలించారు. ఇప్పటివరకు 8 ట్రాన్స్ ఫార్మర్లు చేరాయని వాప్కోస్ సీనియర్ మేనేజర్ కొలగాని వీవీఎస్ మూర్తి తెలిపారు.

## నాడి వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం



**జగ్గయ్యపేట, జూన్ 18 (తెలుగురాష్ట్రం విలేకరి):** నిరుపేదల ఆరోగ్య పరిరక్షణకు మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను అన్నారు. జగ్గయ్యపేట పట్టణంలో పెద్ద రామాలయం నందు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తుమ్మేపల్లి నరేంద్ర ఆధ్వర్యంలో హ్యూమన్ కేర్ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని బుధవారం సామినేని ఉదయభాను ప్రారంభించారు. ఈ శిబిరం నందు గుండె, కిడ్నీ, లివర్, బ్రెయిన్ తదితర సమస్యలకు పరీక్షలు చేయనున్నారని తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ తుమ్మేపల్లి వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా వర్తక వాణిజ్య కమిటీ చైర్మన్ కొత్త పురుషోత్తం, సామినేని రాము, కె.కొటీశ్వరావు, కోమవరపు భాను, కనపర్తి సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మారేడుమిల్లిలో ఎన్కౌంటర్ ముగ్గురు మావోయిస్టులు మృతి

**మారేడుమిల్లి, జూన్ 18(తెలుగు రాష్ట్రం విలేకరి):** అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి, రంపచోడవరం, దేవీపట్నం అడవుల్లో బుధవారం తెల్లవారుజామున భారీ ఎన్ కౌంటర్ జరిగింది.ఈ ఎన్కౌంటర్లో మావోయిస్ట్ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు గాజర్ల రవి అలియాస్ ఉదయ్ అలియాస్ ఆజాద్,ఏపీ జోనల్ కమిటీ సభ్యురాలు అరుణ, మరొకరు అంజు మృతి చెందారు.ఘటన స్థలంలో ఒక ఏకే 47ఆయుధాన్ని స్వాధీనంచేసుకున్నారు.ఈ ప్రాంతంలో మరి కొంతమంది మావోయిస్టులు ఉన్నట్టు గ్రే హౌండ్స్కి సమాచారం అందడంతో కూంబింగ్ కొనసాగుతున్నట్లు సమాచారం.మావోయిస్టు పార్టీకి వరుస ఎదురు దెబ్బలు తాకుతున్నాయి.ఆ పార్టీ కీలక నేతలు ఎన్కౌంటర్లలో మృతి చెందుతున్నారు.చనిపోయిన మావోయిస్టుల వివరాలు ప్రకారంగాజర్ల రవి అలియాస్ ఉదయ్ అలియాస్ గణేష్ అలియాస్ బిరుసు తెలంగాణలోని భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం వెలిశాల గ్రామం.ఆయన పై రూ. 25 లక్షలు రివార్డు ఉంది. మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యులు, ఏవోబీ స్పెషల్ జోనల్ మెంబర్గా ఉన్నారు.గాజర్ల కుటుంబానికి మావోయిస్టు పార్టీ కుటుంబంగా గుర్తింపు పొందారు.వెంకట రవి లక్ష్మి చైతన్య, అలియాస్ అరుణ అలియాస్ రూపీ.(54) కరక వాణి పాలెం పెందుర్తి మండలం విశాఖ జిల్లాకు చెందినవారు. ఆమెపై రూ.20 లక్షల రివార్డ్ ఉంది. స్పెషల్ జోనల్ కమిటీ మెంబర్. ఏవోబీ మెంబర్గా పనిచేస్తున్నారు.ఇతని తమ్ముడు అజాత్ కొన్నేళ్ల క్రితం పాల సముద్రం ఎన్కౌంటర్ కాల్పుల్లో మృతి చెందారు. ఈమె తల్లి మావి నేత గతంలో మృతి చెందారు. మావోయిస్టు పార్టీ సీసీ మెంబర్ చలపతి ఈమె భర్త, చంద్రబాబు పై అలిపిరి వద్ద జరిగిన దాడి ఘటనలో కీలక వ్యక్తి,కొద్ది రోజుల క్రితం శ్రీకాకుళం దగ్గరలో జరిగిన ఎదురు కాల్పుల్లో మృతి చెందారు. అరుణ పై విశాఖ జిల్లా మాజీ ఎమ్మెల్యే కోలారీ సర్వేశ్వర రావుతో పాటు మరో ఎమ్మెల్యే హత్య కేసులున్నాయి.

## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 'పొలం పిలుస్తుంది'

**పోలవరం, జూన్ 18 (తెలుగు రాష్ట్రం విలేకరి):** పోలవరం మండలం జిల్లెల గూడెం గ్రామంలో పొలం పిలుస్తుంది



కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారి కె. రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి కె. రాంబాబు మాట్లాడుతూ ఖరీఫ్ 2025 సీజన్ కు సంబంధించిన వరి విత్తనాలు రకాలు. కాలపరిమితి దిగుబడి వివరాలు స్థానిక రైతులతో చర్చించడం జరిగిందని ఎరువుల ప్రాముఖ్యత భూసార పరిరక్షణ అంశాలపై రైతులకు అవగాహన కలిగించామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపి హరీష్ మాధుర్ కి శుభాకాంక్షలు తెలిపిన కూటమి నాయకులు



**కాట్రేనికోన, జూన్ 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** ఆపరేషన్ సిందూర్ లో భాగంగా తీవ్ర వాదానికి వ్యతిరేకంగా అమెరికా,గయానా, పనామా, బ్రెజిల్, కొలంబియా తదితర దేశాలలో పర్యటించి అమలాపురం విచ్చేసిన స్థానిక పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ బాలయోగిని, కాట్రేనికోన మండలానికి చెందిన పలువురు కూటమి నాయకులు బుధవారం ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఆయనను కలిసిన వారిలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు జొన్నాడ రాజారావు,సర్పంచ్ రంబాల రమేష్, రంబాల దొరబాబు,ఉచ్చుల భాగ్యరాజు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు అందజేత



**కాట్రేనికోన, జూన్ 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** కాట్రేనికోన మండలం నడవపల్లి పల్లి పాలెం గ్రామానికి చెందిన" విద్య సేవా సమితి సంస్థ" అధ్యక్షుడు కర్రీ శ్రీనివాసర్ మండలంలోని కుంచనపల్లి గ్రామానికి చెందిన సుమారు 40 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలను అందించారు. నర్సరీ నుండి డిగ్రీ చదివే విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పలకలు మొదలైనవి అందించారు. సుమారు 19 సంవత్సరాల నుంచి క్రమం తప్పకుండా ప్రతి ఏడాది పరిసర ప్రాంతాలలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు నోటు పుస్తకాలను అందిస్తున్న ఆయనను పలువురు అభినందించారు. ఆయన సేవలను కొనియాడారు.

## జూనియర్ కాలేజీ విద్యార్థుల కోసం హ్యాండ్ వాష్ నిర్మాణం.

### -ప్రారంభించిన అభివృద్ధి కమిటీ సభ్యులు.




**రావులపాలెం: జూన్ 18, (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** మండల కేంద్రం రావులపాలెంలో స్థానికప్రభుత్వ జూనియర్ కళాశాలలో కాలేజీ అభివృద్ధి కమిటీ సహకారంతో రెండు లక్షల రూపాయల నిధులతో విద్యార్థులకు భోజనం అనంతరం చేతులు, ప్లేట్స్ శుభ్రం చేసుకోవడానికి వీలుగా హ్యాండ్ వాష్ ను నిర్మించారు. ఈ అభివృద్ధి పనికి చైర్మన్ పోత%శీ%శెట్టి కనికిరెడ్డి, సెక్రెటరీ కొవ్వూరి నరేష్ కుమార్ రెడ్డి, మెంబర్స్ అయిన జక్కంపూడి రామకృష్ణ, పిచ్చెట్టి చిన్నారావు విరాళాలు అందించారు. ఈ హ్యాండ్ వాష్ ను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలేజీ ప్రిన్సిపాల్ ఎస్ వి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఈ హ్యాండ్ వాష్ నిర్మాణం వల్ల ప్రభుత్వం విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంకి చాలా ఉపయోగకరంగా ఉంటుందని, విద్యార్థులకు సమయం ఆదా అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లా శ్రీనివాస్, కంచర్ల మాణిక్యారావు, కాలేజీ సిబ్బంది ఎం.వెంకటేశ్వరరావు, జి వి రమణ తదితర అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన పీవో సింహాచలం



**రంపచోడవరం, జూన్ 18 (తెలుగు రాష్ట్రం విలేకరి):** ఏజెన్సీలో ప్రతి అంగన్వాడి కేంద్రంలో బాల బాలికలకు ఆటపాటలతో విద్యను బోధించాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం రంపచోడవరం మండలం కోయల ఎర్రంపాలెం గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ప్రాజెక్ట్ అధికారి ఆకస్మికంగా పర్యటించారు . ముందుగా అంగన్వాడి కేంద్రాన్ని ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పరిశీలించి మాట్లాడుతూ ఈ అంగన్వాడి కేంద్రంలో ఎంతమంది బాలబాలికలు ఉన్నది అదేవిధంగా ఈ అంగన్వాడి కేంద్రం పరిధిలో గర్భిణీ స్త్రీలు,బాలింతలు ఎంతమంది ఉన్నది ఆయన అడిగి తెలుసుకున్నారు అదేవిదంగా గుడ్లు,పాలు,నిత్యవసర సరుకులు వెండర్లు ఏవిధముగా సరఫరా చేయుచున్నది ఆయన ఆరా తీశారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ప్రాజెక్ట్ అధికారి పరిశీలించి పాఠశాలలోని విద్యార్థులకు ప్రతిరోజు ప్రభుత్వ నిబంధనల మెనూ ప్రకారం మధ్యాహ్నం భోజన పథకం ద్వారా విద్యార్థులకు కడుపునిండా భోజనం పెట్టాలని ఆయన అన్నారు. ప్రతిరోజు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విజ్ఞానం బోధించాలని ఆయన అన్నారు. ఈ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు ఉన్నది అదేవిధంగా ఎంతమంది ఉపాధ్యాయులు ఉన్నది ప్రాజెక్ట్ అధికారి ఆరా తీశారు. ప్రాజెక్ట్ అధికారి వెంట మెడికల్ అండ్ హెల్త్ అధికారి బొరగ అన్నపూర్ణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జంబుగుంపల టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులుగా లింగయ్య



**కళ్యాణదుర్గం, జూన్ 18 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి ):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి,నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు ఆధ్వర్యంలో బుధవారం కళ్యాణదుర్గం ప్రజావేదికలో టీడీపీ సంస్థాగత ఎన్నికలు నిర్వహించారు. ఈ మేరకు, కళ్యాణదుర్గం టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ సూచనల మేరకు కుందుర్పి మండలం, జంబుగుంపల పంచాయతీలోని కెంచంపల్లి, కొలిమిపాళ్యం, అప్పాజీపాళ్యం, కలిగులిమి గ్రామాల టీడీపీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కెంచంపల్లి గ్రామానికి చెందిన కె.లింగయ్య ను జంబుగుంపల పంచాయతీ టీడీపీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. పంచాయతీ ప్రధాన కార్యదర్శిగా జె.గోపాల్, ఉపాధ్యక్షులు బి.వెంకటేశులు, గ్రామ కమిటీ కార్యదర్శులు జిలాన్ భాష, తిప్పేస్వామి యాదవ్, బి రమేష్, కె.వన్నూరుప్ప, బీట్.మంజునాథ్, బి.భూతయ్య, ఈశ్వర్, నాగభూషణ, రఘు తదితరులను ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా గ్రామకమిటీ నాయకులు ఎమ్మెల్యే ధర్మతేజ మరియు టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు, హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# 48 బంతుల్లో తుఫాన్ సెంచరీ

**మేజర్ లీగ్ క్రికెట్ 2025 సీజన్‌లో వాషింగ్టన్ ఫ్రీడమ్ కెప్టెన్ గ్లెన్ మ్యాక్స్‌వెల్ మరోసారి తన "బిగ్ షో"తో ఆకట్టుకున్నాడు. లాస్ ఏంజిల్స్ నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కేవలం 48 బంతుల్లోనే అద్భుతమైన సెంచరీ సాధించి, జట్టును విజయపథంలో నడిపించాడు. ఈ ఇన్నింగ్స్‌లో మ్యాక్స్‌వెల్ 13 భారీ సిక్సర్లతో పాటు 2 ఫోర్లు బాదాడు.**

ఈ మొత్తం ఇన్నింగ్స్ 49 బంతుల్లోనే జరిగింది. దీనిలో అతను 216.32 స్ట్రైక్ రేట్, 13 సిక్సర్లతో అజేయంగా 106 పరుగులు చేశాడు. ఈ సమయంలో, అతను 48వ బంతికి తన సెంచరీని పూర్తి చేశాడు. గ్లెన్ మాక్స్వెల్ తన %ు%20 కెరీర్‌లో సెంచరీ సాధించి ప్రపంచాన్ని



# తొలి టెస్ట్ మ్యాచ్‌లో ఇలా బరిలోకి దిగాల్సిందే..

## టీమిండియా ప్లేయింగ్ 11పై రవిశాస్త్రి కీలక కామెంట్స్

**భారత్, ఇంగ్లాండ్ మధ్య 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. లీడ్స్‌లోని హెడింగ్లీలో జరిగే సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌కు టీమ్ ఇండియా ప్లేయింగ్ ఎలెవన్ ఎలా ఉండాలో భారత మాజీ కోచ్ రవిశాస్త్రి వెల్లడించారు. మాజీ టీమ్ ఇండియా కోచ్ ప్రకారం, భారత జట్టు మొదటి మ్యాచ్‌లో 6ం2ం3 ఫార్ములాతో ఫీల్డింగ్ చేయాలి. దీని అర్థం ఇంగ్లాండ్ బౌలర్లను ఎదుర్కోవడానికి టీం ఇండియాకు 6గురు బ్యాట్స్‌మెన్స్ ఉండటం చాలా అవసరం. ఇద్దరు ఆల్ రౌండర్లను కూడా ఆడించాల్సి ఉంటుంది. మిగిలిన జట్టులో ముగ్గురు పేసర్లు ఉండాలని రవిశాస్త్రి అన్నారు.**



దీని ప్రకారం, కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్ టీం ఇండియా తరపున ఇన్నింగ్స్ ప్రారంభించాలి. ఎందుకంటే కేఎల్ రాహుల్ అనుభవజ్ఞుడైన బ్యాట్స్ మన్. ఇది భారత జట్టుకు మంచి ఆరంభాన్ని ఇవ్వడానికి వీలు కల్పిస్తుంది. సాయి సుదర్శన్‌ను మూడో స్థానంలో ఆడించడం మంచిది. ఎందుకంటే 23 ఏళ్ల యువ బ్యాట్స్‌మన్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. అతను ఇటీవల ఫస్ట్-క్లాస్ క్రికెట్‌లో విజయవంతంగా రాణించాడు. అదనంగా, అతను IPLలో 700ం పరుగులు చేశాడు. అందువల్ల, సాయి సుదర్శన్‌ను మూడో స్థానంలో ఆడించాలని శాస్త్రి డిమాండ్ చేశాడు.

# చెత్త రికార్డుల్లో చేరిన ఐదుగురు టీ20 బౌలర్లు

**టీ20 క్రికెట్ అంటేనే బౌండరీల వర్షం, సిక్సర్ల మోత. కేవలం 20 ఓవర్లలోనే మ్యాచ్ ఫలితం తేలిపోతుంది కాబట్టి, బ్యాటర్లు మొదటి బంతి నుంచే దూకుడుగా ఆడుతూ భారీ స్కోర్లను నమోదు చేస్తుంటారు. ఈ క్రమంలో, అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లలో అత్యధికంగా పరుగులు ఇచ్చిన బౌలర్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. టెస్ట్ ఆడే దేశాలకు మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తున్న T20 మ్యాచ్‌లో అత్యధిక పరుగులు ఇచ్చిన ఐదుగురు బౌలర్ల జాబితాను ఓసారి చూద్దాం.. ఇందులో లియామ్ మెక్‌కార్తీ, కసున్ రజిత, బారీ మెక్‌కార్తీ, కైల్ అబాట్, ప్రసిద్ధ్ కృష్ణ ఉన్నారు.**



1. లియామ్ మెక్కార్తీ (ఐర్లాండ్): 2025 జూన్ 15న బ్రెడీలో వెస్టిండీస్‌తో జరిగిన పురుషుల %ు20×%లో ఐర్లాండ్‌కు చెందిన లియామ్ మెక్‌కార్తీ ఒక టెస్ట్ దేశం బౌలర్ చేసిన చెత్త గణాంకాలను నమోదు చేశాడు. అతను 4 ఓవర్లు బౌలింగ్ చేసి వికెట్ తీసుకోకుండా 81 పరుగులు ఇచ్చాడు. బలమైన వెస్టిండీస్ బ్యాటింగ్ లైనప్‌తో ఈ ఐరిష్ ఫాస్ట్ బౌలర్ ఇబ్బంది పడ్డాడు.

2. కసున్ రజిత (శ్రీలంక): 2019 అక్టోబర్ 27న అడిలైడ్‌లో శ్రీలంక, ఆస్ట్రేలియా మధ్య జరిగిన మొదటి %ు20×% సందర్భంగా, కసున్ రజిత తన 4 ఓవర్లలో 75 పరుగులు ఇచ్చి దారుణంగా ఇబ్బంది పడ్డాడు. ఆ సమయంలో %ు20×% మ్యాచ్‌లో ఒక బౌలర్ ఇచ్చిన రెండవ అత్యధిక పరుగులు ఇది.

3. బారీ మెక్‌కార్తీ (ఐర్లాండ్): 2017లో భారతదేశంలోని గ్రేటర్ నోయిడాలో ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో బారీ మెక్‌కార్తీకి కష్టమైన సమయం ఎదురైంది. అతను తన 4 ఓవర్లలో 69 పరుగులు ఇచ్చి వికెట్ కూడా తీయలేదు. పిచ్ బ్యాటర్లకు బాగా అనుకూలంగా ఉంది. బౌలర్లకు ఏమీ అందించలేకపోయింది.

4. కైల్ అబాట్ (దక్షిణాఫ్రికా): 2015లో జోహన్నెస్‌బర్గ్‌లో వెస్టిండీస్‌పై కైల్ అబాట్ 4 ఓవర్లలో 68 పరుగులు ఇచ్చాడు. అతను ఒక వికెట్ తీయగలిగాడు. కానీ, అది ఇప్పటికీ దక్షిణాఫ్రికా పేసర్‌కు కఠినమైన విహారయాత్రగా మారింది.

5. ప్రసిద్ధ్ కృష్ణ (భారతదేశం): 2023లో జోహన్నెస్‌బర్గ్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో ప్రసిద్ధ్ కృష్ణకు కష్టకాలం ఎదురైంది. తన నాలుగు ఓవర్ల స్పెల్‌లో, కృష్ణ 68 పరుగులు ఇచ్చి వికెట్ లేకుండా పోయాడు. దక్షిణాఫ్రికా బ్యాటర్లు బ్యాటింగ్‌కు అనుకూలమైన వికెట్‌పై ఆధిపత్యం చెలాయించారు.

## ఆత్యాచారం కేసులో జైలుకు.. కట్‌చేస్తే..

# తిరిగొచ్చి 4 వికెట్లతో బీభత్సం..

## ఈ బౌలర్ శాలరీ తెలిస్తే షాకే?

**నేపాల్ క్రికెట్ జట్టు స్టార్ స్పిన్నర్ సందీప్ లామిఛానే, స్కాట్లాండ్‌తో జరిగిన %ు%20 మ్యాచ్‌లో తన స్పిన్ మాయాజాలంతో మరోసారి అద్భుత ప్రదర్శన చేశాడు. కేవలం 4 ఓవర్లలో 11 పరుగులు మాత్రమే ఇచ్చి 4 కీలక వికెట్లు పడగొట్టి, నేపాల్ జట్టును థ్రిల్లింగ్ విజయపథంలో నడిపించాడు. అయితే, ఈ అద్భుతమైన ప్రదర్శన చేసిన లామిఛానేకు ఒక మ్యాచ్‌కు కేవలం 3100 రూపాయల (నేపాల్ కరెన్సీ) జీతం మాత్రమే లభిస్తుందని తెలిస్తే ఆశ్చర్యపోతారు.**



గ్లాస్గోలోని టిట్‌వుడ్‌లో జరిగిన స్కాట్లాండ్ %ు%20 ట్రై-సిరీస్‌లో భాగంగా నేపాల్, స్కాట్లాండ్ మధ్య హోరాహోరీగా పోరు సాగింది. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న నేపాల్, స్కాట్లాండ్‌ను 19.4 ఓవర్లలో కేవలం 97 పరుగులకే ఆలౌట్ చేసింది. ఈ తక్కువ స్కోరులో సందీప్ లామిఛానే కీలక పాత్ర పోషించాడు. అతను తన 4 ఓవర్ల స్పెల్‌లో 11 పరుగులు మాత్రమే ఇచ్చి 4 వికెట్లు పడగొట్టాడు. కరణ్ %ఖజ%, దీపేంద్ర సింగ్ ఐరీ చెరో రెండు వికెట్లతో లామిఛానేకు సహకరించారు.

స్కాట్లాండ్ బ్యాట్స్‌మెన్లలో మైఖేల్ లీస్క్ (46 పరుగులు), కెప్టెన్ మాథ్యూ క్రాస్ (15 పరుగులు) మినహా ఎవరూ రాణించలేకపోయారు. అనంతరం 98 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన నేపాల్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలినా, ఆఖరి బంతి వరకు ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో రెండు వికెట్ల తేడాతో విజయం సాధించింది. కుషాల్ భుర్తేల్ (30) నేపాల్ ఇన్నింగ్స్‌ను నిలబెట్టాడు. లామిఛానే తన అద్భుతమైన బౌలింగ్ ప్రదర్శనకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డును అందుకున్నాడు.

# బీసీసీఐ ముద్దంది.. నేనే వద్దన్నా..

## టెస్ట్ కెప్టెన్సీ ఆఫర్‌పై క్లారిటీ ఇచ్చిన బుమ్రా



**భారత క్రికెట్ జట్టు స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా, తనను టెస్ట్ కెప్టెన్‌గా చేయాలంటూ బీసీసీఐ నుంచి వచ్చిన ఆఫర్‌ను తిరస్కరించినట్లు సంచలన విషయాలు వెల్లడించాడు. ఇటీవల రోహిత్ శర్మ టెస్టు క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత, టెస్ట్ కెప్టెన్సీ రేసులో శుభ్‌మన్ గిల్‌తో పాటు బుమ్రా పేరు కూడా ప్రముఖంగా వినిపించింది. అయితే, అనూహ్యంగా గిల్ కెప్టెన్‌గా ఎంపిక కావడంపై అనేక ఊహాగానాలు చెలరేగాయి. ఈ నేపథ్యంలో బుమ్రా స్వయంగా తన నిర్ణయాన్ని, దానికి గల కారణాలను వివరించాడు.**

స్కై స్పోర్ట్స్ కోసం మాజీ భారత వికెట్ కీపర్-బ్యాటర్ దినేష్ కార్తీక్‌తో జరిగిన ఇంటర్వ్యూలో బుమ్రా మాట్లాడుతూ, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టెస్ట్ రిటైర్మెంట్లు ప్రకటించడానికి ముందే తాను తన పనిభారం (వర్క్‌లోడ్) గురించి బీసీసీఐ అధికారులతో, సెలెక్టర్లతో చర్చించినట్లు తెలిపాడు. తన వెన్నునొప్పి సమస్యలను పర్యవేక్షిస్తున్న వైద్యులు, ఫిజియోలతో మాట్లాడిన తర్వాత, భవిష్యత్తులో తన శరీరంపై అదనపు భారం పడకుండా చూసుకోవాలని నిర్ణయించుకున్నట్లు చెప్పుకొచ్చాడు.

"ఐదు టెస్టుల సిరీస్‌లో నా పనిభారం ఎలా ఉండాలి అనే దానిపై నేను బీసీసీఐతో మాట్లాడాను. నా వెన్నును పర్యవేక్షించే మెడికల్ టీం, నాకు శస్త్రచికిత్స చేసిన సర్జన్‌తో కూడా చర్చించాను. పనిభారం విషయంలో తెలివిగా వ్యవహరించాలని వారు నాకు సూచించారు. ఈ చర్చల అనంతరం, నేను కొంచెం జాగ్రత్తగా ఉండాలనే నిర్ణయానికి వచ్చాను" అని బుమ్రా వివరించాడు.

అంతేకాకుండా, ఐదు టెస్టుల సిరీస్‌లో తాను అన్ని మ్యాచ్‌లూ ఆడలేకపోవచ్చని, అలాంటప్పుడు కెప్టెన్సీ బాధ్యతలు స్వీకరించడం జట్టుకు న్యాయం కాదని బుమ్రా స్పష్టం చేశాడు. "బీసీసీఐ నన్ను నాయకత్వ పాత్ర కోసం పరిశీలించింది నిజమే. కానీ, నేను అందుకు 'నో' చెప్పాల్సి వచ్చింది. ఒక సిరీస్‌లో మూడు మ్యాచ్‌లకు ఒకరు, మిగతా మ్యాచ్‌లకు మరొకరు కెప్టెన్‌గా ఉండటం జట్టుకు మంచిది కాదు. నేను ఎప్పుడూ జట్టు ప్రయోజనాలకే మొదటి ప్రాధాన్యత ఇస్తాను" అని బుమ్రా అన్నాడు. కెప్టెన్సీ తనకు ఎంతో ముఖ్యమని, దాని కోసం తాను చాలా కష్టపడ్డానని, అయితే కెప్టెన్సీ కంటే క్రికెట్ అంటేనే తనకు ఎక్కువ ఇష్టమని, ఒక ఆటగాడిగా జట్టుకు మరింత సహకరించాలనుకుంటున్నానని చెప్పుకొచ్చాడు.ఐబుమ్రా వ్యాఖ్యలను బట్టి చూస్తే, ఫిట్‌నెస్ సమస్యలు, వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌ను దృష్టిలో ఉంచుకునే బీసీసీఐ తనను టెస్ట్ కెప్టెన్సీకి పరిగణించవద్దని స్వయంగా బుమ్రా కోరాడు. దీంతో శుభ్‌మన్ గిల్ భారత టెస్ట్ జట్టుకు సారథ్యం వహించే అవకాశం లభించింది. జస్ప్రీత్ బుమ్రా నిర్ణయం అతని వృత్తి నైపుణ్యాన్ని, జట్టు పట్ల నిబద్ధతను తెలియజేస్తోంది. తన వ్యక్తిగత ఆశయాల కంటే జట్టు ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయం.

తెలుగురాష్ట్రం దినపత్రిక



# కూలీ ఓవర్సీస్ బిజినెస్.. పవర్ఫుల్ డీల్ తో కొత్త రికార్డు!

సూపర్ స్టార్ రజనీకాంత్, డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ 'కూలీ' ప్రస్తుతం దేశవ్యాప్తంగా భారీ హైప్‌ను క్రియేట్ చేస్తోంది. మాస్ యాక్షన్ ఎలిమెంట్స్‌తో కూడిన ఈ సినిమా, అన్ని భాషల్లో ఒకేసారి విడుదలవుతుండటంతో టోటల్ ఇండియన్ సినిమా మార్కెట్ దృష్టిని ఆకర్షిస్తోంది. ఇందులో రజనీ పాత్ర నెవ్వర్ బిఫోర్ అనేలా ఉంటుందట. ఆయన పక్కన నాగార్జున, ఉపేంద్ర, సౌబిన్ షాహీర్, సత్యరాజ్, శ్రుతి హాసన్, జూనియర్ ఎంజీఆర్, రేబా మోనికా జాన్ వంటి భారీ తారాగణం ఉండటం సినిమాకు అదనపు ఆకర్షణగా నిలుస్తోంది.సినిమా థీమ్ కూడా ఆసక్తికరంగా ఉండబోతోంది. గోల్డ్ స్మగ్లింగ్ మాఫియా నేపథ్యంలో కథ నడవనుంది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్‌కి అద్భుత స్పందన లభించింది. అనిరుధ్ సంగీతం, మాస్ విజువల్స్ సినిమాపై అంచనాలను మరింత పెంచాయి. ఈ సినిమా ఆగస్ట్ 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. తమిళ్, తెలుగు, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో ఈ మూవీ థియేటర్లకు రానుంది.తాజాగా ఈ సినిమా ఓవర్సీస్ థియేట్రికల్ హక్కులు భారీ ధరకు అమ్ముడయ్యాయి. అన్ని భాషల కలిపి ఓవర్సీస్ రైట్స్‌ను ఏకంగా రూ.81 కోట్లుకి డీల్ క్లోజ్ చేసినట్లు సమాచారం. కోలీవుడ్ సినిమా ఓవర్సీస్ మార్కెట్‌లో ఇదొక రికార్డు లాంటి డీల్‌గా నిలిచింది. ఇది రజనీకాంత్ క్రేజ్, లోకేష్ మార్క్‌కు నిదర్శనం. ఇప్పటికే తమిళం, తెలుగు థియేట్రికల్ రైట్స్ కోసం పెద్దపెద్ద సంస్థలు పోటీ పడుతున్నట్లు తెలుస్తోంది.ఓవర్సీస్ మార్కెట్‌లో ఇంత భారీ బిజినెస్ సాధించడం రజనీ కెరీర్‌లోనే బిగ్ రికార్డ్ గా భావిస్తున్నారు సినీ విశ్లేషకులు. ముఖ్యంగా %ఖూూ, +జజ, ఖఖ%, ఆస్ట్రేలియా, మలేషియా మార్కెట్లలో ఈ సినిమా పై ఆడియెన్స్‌లో అంచనాలు బిగ్ రేంజ్ లో ఉన్నాయి. టీజర్ లోనే వింటేజ్ రజనీ మాస్ యాంగిల్‌ని చూపించిన లోకేష్.. సినిమా మొత్తం ఎలాగుంటుందో ఊహించుకోవచ్చు.సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ సినిమాపై దేశవ్యాప్తంగా విపరీతమైన హైప్ ఉన్నప్పటికీ.. ఓవర్సీస్ బిజినెస్ తాలూకు ఈ రికార్డు డీల్ ఈ హైప్‌ని మరో మెట్టు ఎక్కించింది. బిజినెస్ పరంగా ఎంతటి రికార్డులు సాధించినా.. కంటెంట్ బలమే సినిమా నిజమైన విజయం అని మేకర్స్ నమ్ముతున్నారు. మరి ఈ భారీ సినిమా విడుదల తర్వాత ఏ రేంజ్ లో కలెక్షన్ల వర్షం కురిపిస్తుందో చూడాలి.

# సమోసాల లెక్క ఇంటికెళ్లే సరికి 40!



విక్టరీ వెంకటేష్ తానెంత పెద్ద స్టార్ అయినా? ఎంతో డౌన్ టూ ఎర్త్. ఏ విషయమైనా ఓపెన్ గా మాట్లాడు తుంటారు. ఇప్పుడంటే పుడ్ విషయంలో నియమ నిబంధనలు పాటిస్తున్నారు గానీ... పాత రోజుల్లో మాత్రం తాను కూడా మంచి పుడీ అని చాలా సందర్భాల్లో చెప్పారు. ఉమ్మడి కుటుంబం కావడంతో డైనింగ్ టేబుల్ పై చికెన్ ముక్కల కోసం లేబుల్ కింద కాళ్లు ఎలా తన్నుకున్నోవో ఇప్పటికే రివీల్ చేసారు.కుటుంబంలోకి రానా కూడా వచ్చిన తర్వాత తమ అందిరి కంటే తాను పెద్ద పుడీ అయ్యాడని దీంతో ముక్కల కోసం పోటీ మరింత తీవ్రమైందని అన్నారు వెంకీ ఓ సందర్భంలో. ఇదంతా చెన్నైలో ఉన్న పుడు జరిగిన విశేషాలు. అదే చెన్నైలో చదువుకుంటోన్న రోజులు ఇంకా గొప్పగా ఉండేవన్నారు. ప్రతీ గురువారం వెంకటేష్ తల్లి డబ్బులిస్తే చెన్నై డీలక్స్ హెూటల్ 50 సమోసాలు కొనుక్కుని వచ్చేవారుట.వాటిలో 10 సమోసాలు మార్గ మధ్యలోనే తినేసేవాడినన్నారు. హెూటల్ నుంచి ఇంటికి వచ్చేసరికి 40 సమోసాలు ఇంటికి వచ్చేవన్నారు. అడిగితే కాకి లెక్కలు చెప్పి తప్పించుకునేవాడినన్నారు. పుడ్ విష యంలో అప్పట్లో తాను అబద్ధాలు ఎక్కువగా చెప్పేవాడినన్నారు వెంకీ. ఇంకా ఇలాంటి తిండి ముచ్చట్లు ఎన్నో ఉన్నాయన్నారు.వెంకీ చెప్పే జీవిత సత్యాలు కూడా అంతే ఆకర్షణీయంగా ఉంటాయి. వెంకటేష్ ఒకప్పుడు పెద్దగా మాట్లాడే వారు కాదు. కానీ ఇప్పుడు ఆయనే ముందుకొచ్చి అన్ని విషయాలు ఓపెన్ గా మాట్లాడటం అ భిమానులకు ఎంతో నచ్చుతుంది. స్టార్ అంటే కేవలం తెరకు మాత్రమే పరిమితం కాకుండా అందరితో మమేకం అవుతూ మెలుగుతున్నారు.




# 'లవ్ జిహాద్'పై స్పందించిన ఆమిర్ ఖాన్



బాలీవుడ్ అగ్రనటుడు ఆమిర్ ఖాన్ వరుసగా ప్రమోషన్స్‌లో పాల్గొంటున్న విషయం తెలిసిందే. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న సితారే జమీన్ పర్ చిత్రం ఈ నెల 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఆమిర్ మాట్లాడుతూ.. పలు కీలక అంశాలపై తన అభిప్రాయాలను కుండబద్దలు కొట్టారు. ముఖ్యంగా 'పీకే' సినిమా సమయంలో తలెత్తిన 'లవ్ జిహాద్' ఆరోపణలు, తన దేశభక్తిపై వస్తున్న విమర్శల గురించి ఆయన వివరణ ఇచ్చారు. అన్ని మతాంతర వివాహాలను 'లవ్ జిహాద్' కోణంలో చూడటం సరికాదని ఆమిర్ ఖాన్ స్పష్టం చేశారు. "రెండు మతాలకు చెందిన వారు ప్రేమించుకుని, వివాహం చేసుకుంటే అది అన్నిసార్లు లవ్ జిహాద్ కాదు. ఒకరినొకరు ఇష్టపడి మనుషులుగా ఒక్కటయ్యారు. అది మతాలకు అతీతం అని ఆయన అభిప్రాయపడ్డారు.తన కుటుంబంలో కూడా ఇలాంటి వివాహాలు జరిగాయని ఆమిర్ గుర్తుచేశారు. "మా అమ్మాయి ఐరా.. నుపుర్ శిఖరే అనే హిందూ అబ్బాయిని పెళ్లి చేసుకుంది. నా సోదరి నిఖత్.. సంతోష్ హెగ్డేను, చిన్న సోదరి ఫర్హాన్.. రాజీవ్ దత్తను వివాహం చేసుకున్నారు" అని తెలిపారు. ఈ ఉదాహరణలను బట్టి ప్రేమకు మతం అడ్డుకాదని, తమ కుటుంబంలో అన్ని మతాలను గౌరవిస్తామని పరోక్షంగా తెలియజేశారు.అలాగే 'పీకే' సినిమా ఏ మతానికి వ్యతిరేకం కాదని, మతం పేరుతో అమాయకులను మోసం చేసే వ్యక్తుల గురించి మాత్రమే ఆ చిత్రంలో చూపించామని ఆమిర్ ఖాన్ స్పష్టం చేశారు. "మతం పేరుతో ప్రజలను దోపిడీ చేసే, తప్పుడు బోధనలు చేసే వారి విషయంలో జాగ్రత్తగా ఉండాలనేదే మా ఉద్దేశ్యం. ఏ మతాన్ని కించపరిచే ఉద్దేశ్యం మాకు లేదు" అని ఆయన వివరించారు.

# రామోజీ ఫిలిం సిటీపై కాజోల్ షాకింగ్ కామెంట్స్





బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కాజోల్ అగర్వాల్ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. ఈ అమ్మడు సౌత్ లో ఒకటి రెండు సినిమాల్లో మాత్రమే నటించింది. కాకపోతే కాజోల్ నటించిన హిందీ చిత్రాలు తెలుగులో డబ్ అయి దక్షిణాది ప్రేక్షకుల్లోనూ ఆమెకి మంచి గుర్తింపు వచ్చేలా చేశాయి. 1992 నుంచి కాజోల్ బాలీవుడ్ చిత్ర పరిశ్రమలో వైవిధ్యమైన సినిమాలు చేస్తూ వచ్చింది.స్టార్ హీరోలు షారుక్ ఖాన్, అజయ్ దేవగన్ సరసన ఎక్కువ సినిమాలు చేసింది. షారుఖ్ ఖాన్ కాజోల్ ఆన్ స్క్రీన్ పెయిర్ కు అప్పట్లో ఎంత క్రేజ్ ఉండేదో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. వీరి కాంబినేషన్ లో వచ్చిన బాజీగర్, డూప్లికేట్, దిల్ వాలే దుల్హానియా లే జాయేగి, కుచ్ కుచ్ హెూతా హ, కబీ ఖుషి కబీ గమ్, కహెూ నా హెూ, రబ్ నే బనాది జోడి వంటి చిత్రాలు ప్రేక్షకుల గుండెల్లో నిలిచిపోయాయి.జీవితంలో మరోసారిఅయితే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను నటించిన ఓ సినిమా షఉటింగ్ రామోజీ ఫిల్మ్ సిటీలో జరగ్గా ఆ సమయంలో తాను నెగిటివ్ వైబ్స్ ఎదుర్కొన్నానని కాజోల్ చెప్పుకొచ్చారు. కొన్ని ప్రదేశాలు భయపెట్టాయి. వెంటనే అక్కడి నుంచి వెళ్లిపోవాలని అనుకున్నాను. జీవితంలో మరోసారి రామోజీ ఫిల్మ్ సిటీ వెళ్లాలనుకోలేదని ఆమె అన్నారు. అంతే కాదు రామోజీ ఫిల్మ్ సిటీని ప్రపంచంలోనే అత్యంత భయానక ప్రదేశాలలో ఒకటిగా వర్ణిస్తూ కామెంట్ చేసింది కాజోల్. మరి కాజోల్ ని అంతలా భయపెట్టిన సంఘటన ఏంటది మాత్రం రివీల్ చేయలేదు.ఫిల్మ్ స్టూడియో భారతదేశంలో ఉన్న అతి పెద్ద సినీ స్టూడియోలలో 'రామోజీ ఫిలిం సిటీ' ఒకటి. హైదరాబాద్ నగర శివార్లలో దాదాపు 2000 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న అతి పెద్ద ఇంటిగ్రేటెడ్ ఫిల్మ్ స్టూడియోగా ప్రసిద్ధి చెందింది. దీనిని గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ప్రపంచంలోనే అతిపెద్ద ఫిల్మ్ స్టూడియో కాంప్లెక్స్‌గా గుర్తించింది.ఇందులో తెలుగు సినిమాలే కాకుండా దేశ, విదేశాలకు చెందిన అనేక భాషా చిత్రాలు, టెలివిజన్ సీరియళ్లు నిర్మించబడుతుంటాయి. ఇది సినీ హబ్ మాత్రమే కాదు, పాపులర్ హాలిడే డెస్టినేషన్ కూడా. ప్రతి ఏడాది సుమారు 15 లక్షల మంది పర్యాటకులు ఈ ప్రదేశాన్ని సందర్శిస్తారు.రామోజీ ఫిలిం సిటీ దక్షిణాదికే కాదు, మొత్తం ఇండియన్ సినిమాకే గర్వకారణం. అలాంటి పాపులర్ ప్లేస్ పై కాజోల్ కామెంట్స్ చేయడాన్ని అందరూ ఖండిస్తున్నారు. దీనిపై ఆమె వివరణ ఇస్తారేమో చూడాలి.

TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339